నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
1
శనివారం | జూలై 27. 2024 | www.navatelangana.com

కోటయ్య ఆశయ సాధనకు కృషి చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్



చేనేత నాయకుడు ప్రగడ కోటయ్య ఆశయ సాధనకు కృషి చేయాలని బీసీ జేఏసీ అధ్యక్షుడు మారం శ్రీనివాస్, బీసీ ఉద్యోగుల సంఘం జిల్లా అధ్యక్షుడు రాపోలు పరమేష్ అన్నారు శుక్రవారం పట్టణంలో ఆయన జయంతి సందర్భంగా చిత్రపటానికి పూలమాలలలేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ బతికి ఉన్నంత వరకు చేనేత సమస్యల పరిష్కారం కొరకు పోరాటం చేసిన వ్యక్తి ప్రగడ కోటయ్య అన్నారు.చేనేత వాణి అనే వారపత్రిక ద్వారా చేనేతల సమస్యలను రాష్ట్రమంతటా వినిపించారన్నారు.ఈ కార్యక్రమంలో గంజి పాండు తదితరులు పాల్గొన్నారు.

'గీత కార్మికులకు నిధులు పెంచాలి'

నవతెలంగాణ-నకిరేకల్



బడ్జెట్‌లో కల్లు గీత కార్మికుల సంక్షేమానికి అధిక నిధులను కేటాయించాలని తెలంగాణ కల్లుగీత కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి రాచకొండ వెంకట్ గౌడ్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ రాష్ట్ర బడ్జెట్లో గీతా కార్మికుల సంక్షేమానికి రూ 68 కోట్లు, నీరాకు రూ.25 కోట్లు మాత్రమే కేటాయించారన్నారు. హైదరాబాద్ నక్లెస్ రోడ్డులో ఉన్న నీరా కేఫ్‌కు అనుబంధంగా జిల్లాలలో ఏర్పాటు చేసిన మిషనరీకి, అన్ని జిల్లాలకు విస్తరించడానికి రూ.100 కోట్లు బడ్జెట్ కావాలన్నారు. చెట్ల పెంపకానికి భూమి, కల్లుకు మార్కెట్, నీర తాటి, ఈత ఉత్పత్తుల పరిశ్రమలకు రూ.5000 కోట్లు కేటాయించాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం పునరాలోచించి బడ్జెట్ కేటాయింపులు పెంచాలని డిమాండ్ చేశారు.

కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం

- రాష్ట్ర బడ్జెట్‌లో ఉమ్మడి నల్గొండ జిల్లా పట్ల వివక్ష
- పెండింగ్ ప్రాజెక్టుల పూర్తి కోసం ప్రజా ఉద్యమాలు
- విలేకర్ల సమావేశంలో మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-మిర్యాలగూడ



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు తీరని అన్యాయం జరిగిందని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు .శుక్రవారం స్థానిక ఆ పార్టీ కార్యాలయంలో ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడారు.తెలుగురాష్ట్రాల విభజన హామీలో కేంద్ర ప్రభుత్వం ఒక్కటి కూడా అమలు చేయడం లేదని విమర్శించారు. తెలంగాణకు రైల్వే కోచ్, బయ్యారం ఫ్యాక్టరీ, యూనివర్సిటీ, ఏర్పాటు, మూసీనది ప్రక్షాళన, ఒక ప్రత్యేక ప్యాకేజీ వంటి హామీలను తుంగలో తొక్కేరన్నారు. ఏపీకు స్పెషల్ స్టేటస్ ఇవ్వాలని విభజన హామీలు ఉన్నప్పటికీ రూ.15 వేల కోట్లు కేటాయించారని చెప్పారు. సీటును, ప్రభుత్వాన్ని కాపాడడం కోసమే అనే విధంగా బీజేపీ ప్రభుత్వ బడ్జెట్ ఉందని ఎద్దేవా చేశారు. తెలంగాణకు నిధులు కేటాయించకపోవడం సరైన కాదన్నారు. దేశంలోని అన్ని రాష్ట్రాలు పన్నుల రూపంలో కేంద్రానికి ఆదాయం అందిస్తుందని అలాంటప్పుడు అన్ని రాష్ట్రాలను సమానంగా చూసుకోవాల్సిన బాధ్యత కేంద్రంపై ఉంటుందని చెప్పారు. మోడీ ప్రభుత్వం కేవలం రాజకీయ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకొని కేటాయింపులు చేశారని, దేశాభివృద్ధి పట్ల ఆయనకు చిత్తశుద్ధి లేదని విమర్శించారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో ఉమ్మడి నల్గొండ జిల్లాకు అన్యాయం జరిగిందన్నారు. ప్రధానంగా పెండింగ్‌లో ఉన్న ప్రాజెక్టులను పూర్తి చేయడం కోసం అవసరమైన నిధులు కేటాయించకపోవడం పట్ల వివక్షత అర్థమవుతుందన్నారు. ఎస్ఎస్‌బీసీ టన్నెల్ పనులు, డిండి ఎత్తిపోతల పథకం, మూసీ నది ప్రక్షాళన వంటి పథకాలకు నిధులు కోత విధించారని ధ్వజమెత్తారు.ప్రాజెక్టులను పూర్తి చేసేందుకు ప్రభుత్వం శ్రద్ధ చూపడం లేదని విమర్శించారు. గత ప్రభుత్వ మాదిరిగానే ఈ ప్రభుత్వం ప్రాజెక్టుల పనుల పట్ల వివక్ష చూపుతోందని విమర్శించారు.ఎస్ఎల్‌బీసీ టన్నెల్‌పనులు ఐదు సంవత్సరాలకు పూర్తి కావాల్సినప్పటికీ 18 ఏండ్లవుతున్నా పూర్తి కాలేదని చెప్పారు.ఈ ప్రాజెక్టు పూర్తయితే ఉమ్మడి నల్గొండ జిల్లాలోని 3.40 ఎకరాలకు సాగునీరందుతుందని తెలిపారు. మునుగోడు, దేవరకొండ, నాగార్జున్‌సాగర్ నియోజవర్గాలు సస్యశ్యామలమవుతాయన్నారు. పాలమూరు రంగారెడ్డి డిండి ఎత్తిపోతల పథకాలు పూర్తయితే సాగు తాగునీరు కష్టాలు తీరుతాయన్నారు.పెండింగ్‌లో ఉన్న ఐదు రిజర్వాయర్ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఈ ప్రభుత్వం చిత్తశుద్ధితో పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేయాలని, కాలువ సిల్ట్ తీయాలని, కాలువలను మరమ్మతులు చేయాలని, షటర్స్ బిగించాలని, సాగర్ కింద ఉన్న లిఫ్టులను ప్రభుత్వం నిర్వహణ బాధ్యత తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో రైతులను, ప్రజలను సమీకరించి పెద్దఎత్తున ప్రజా ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు.ఈ సమావేశంలో సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, జిల్లా కమిటీ సభ్యులు బావండ్ల పాండు, ఎండి అంజాద్,పగిడోజు రామ్మూర్తి, ఉన్నం వెంకటేశ్వర్లు, అప్పారావు, యేసు, తదితరులు పాల్గొన్నారు.

ఆగస్టులో 'పల్లె' పోరు...!

- నిర్ణయం తీసుకున్న ప్రభుత్వం
- పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు
- గ్రామాల్లో వేడెక్కిన రాజకీయం

నవతెలంగాణ-మిర్యాలగూడ

గ్రామపంచాయతీ ఎన్నికలను నిర్వహించాలని శుక్రవారం ప్రభుత్వం నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటన చేశారు.పాత రిజర్వేషన్ల ప్రకారమే ఎన్నికలు నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడంతో గ్రామాల్లో రాజకీయం వేడెక్కింది. ఆరునెలలుగా ఎప్పుడెప్పుడా అని ఎదురుచూస్తున్నా గ్రామ పంచాయతీ ఎన్నికలు ఆగస్టులో నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో రాజకీయ పార్టీల ద్వితీయ శ్రేణి నాయకుల్లో ఉత్సహం నెలకొంది.ఇక ఆగస్టులో పల్లెపోరు జరగనుంది.

6 నెలల కాలం పాటు ఇన్‌చార్జీలకు బాధ్యత

2019 జనవరిలో గ్రామపంచాయతీ ఎన్నికల నిర్వహించగా 2024 జనవరి 31తో వారి పదవీకాలం ముగిసింది.సర్పంచుల పదవీకాలం ముగియాక ముందే ఎన్నికలు నిర్వహించాల్సినప్పటికీ పార్లమెంటు ఎన్నికలు రావడంతో స్థానిక సంస్థల ఎన్నికలు వాయిదా వేశారు. పదవి కాలం ముగిసిన మరుసటి రోజు ఫిబ్రవరి 1 నుంచి గ్రామపంచాయతీలకు ప్రత్యేక అధికారుల పాలన విధించారు. మండలస్థాయి అధికారులకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించి పాలన సాగించారు. దీంతో గ్రామాలలో సమస్యలు పరిష్కారం కాక మౌలిక సమస్యలు తీవ్రంగా నెలకొన్నాయి. సర్పంచులు లేకపోవడంతో సమస్యలను ఎవరికి చెప్పుకోవాలో తెలియక గ్రామస్తులు తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గ్రామపంచాయతీలలో అభివృద్ధి పనులు కూడా కుంటుపడ్డాయి. ఆరు నెలల తర్వాత ఇప్పుడు ఆగస్టులో గ్రామపంచాయతీ ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడంతో గ్రామాలలో రాజకీయ వాతావరణం వేడెక్కింది.

ఉమ్మడి నల్గొండ జిల్లాలో 1780 పంచాయతీలు

ఉమ్మడి నల్గొండ జిల్లాలోని నల్గొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి జిల్లాలలో మొత్తం 1780 గ్రామపంచాయతీలు ఉన్నాయి.అత్యధికంగా నల్గొండ జిల్లాలో 844 గ్రామపంచాయతీలు, సూర్యాపేట జిల్లాలో 475 గ్రామ పంచాయతీలు యాదాద్రి భువనగిరి జిల్లాలో 421 గ్రామపంచాయతీలు ఉన్నాయి. నల్గొండ జిల్లాలోని 844 గ్రామ పంచాయతీలలో 21 గ్రామపంచాయతీలకు గతంలోనే సర్పంచుల పదవులు ఖాళీగా ఉన్నాయి. ఇందులో నకిరేకల్ మండలంలోని ఏడు గ్రామ పంచాయతీలకు ఎన్నికల నిర్వహిం చకపోవడంతో ఖాళీగా ఉన్నాయి. జిల్లాలో మిగిలిన 14 గ్రామపంచాయతీలలో కొందరు సర్పంచులు రాజీనామా చేయగా మరికొందరు సర్పంచులు చనిపోయారు.ఈ గ్రామపంచాయతీలలో ఉపసర్పంచులే సర్పంచులుగా బాధ్యతలు నిర్వర్తించారు.



ప్లాస్టిక్ కవర్ల నియంత్రణకు అందరూ సహకరించాలి

- వ్యాపారులతో ఎమ్మెల్యే బీఎల్ఆర్

నవతెలంగాణ-మిర్యాలగూడ



నేను నా మిర్యాలగూడ కార్యక్రమంలో భాగంగా నిర్వహించనున్న మరో స్వచ్ఛంద కార్యక్రమం నియోజకవర్గంలో ప్లాస్టిక్ కవర్ల నియంత్రణకు అందరూ సహక రించాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కోరారు. శుక్రవారం మిర్యాలగూడలోని ప్లాస్టిక్ కవర్స్ హెూల్సేల్ వ్యాపారులను, మార్కెట్ లోని కూరగాయలు, పలు వ్యాపారులను కలసి మాట్లాడారు. ఆగస్టు 1వ తేదీ నుంచి ప్లాస్టిక్ కవర్ల వాడకాన్ని, అమ్మకాలను పూర్తిగా తగ్గించాలని సూచించారు. 7వ తేది వరకు మార్కెట్ లో ప్లాస్టిక్ కవర్ అనేది లేకుండా చేయాల్సిన బాధ్యత మీదేనన్నారు. ఆగస్టు 15 వ తేది వరకు మిర్యాలగూడ నియోజకవర్గం పూర్తి ప్లాస్టిక్ కవర్ల రహితంగా మారాలని కోరారు. దాని కోసం మాతో పాటు మీరు కూడా సహకరిస్తే అందరం కలిసి మిర్యాల గూడ నియోజకవర్గం పర్యావరణ పరిరక్షణ నియోజకవర్గంగా మార్చు కుందామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్, కాంగ్రెస్ నాయకులు ఎంఏ అలీం తదితరులు పాల్గొన్నారు.

కూలీలతో కలిసి నాటేసిన ఎమ్మెల్యే ఎమ్మెల్యే

- రైతుకూలీల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తా

నవతెలంగాణ-మిర్యాలగూడ



వ్యవసాయపనులు చురుకుగా సాగుతుండగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి (బీఎల్ఆర్) శుక్రవారం ఉదయం స్వయంగా వ్యవసాయ పనులను పరిశీలించడంతోపాటు తాను సైతం అంటూ మహిళ రైతు కూలీలతో కలిసి పొలాల్లో వరి నాట్లు వేశారు మిర్యాలగూడ నియోజకవర్గం పరిధిలోని మాడుగుల పల్లి మండలం బొమ్మకల్ గ్రామం మాధవరెడ్డి రైతు పొలంలో తదితర గ్రామాలలో ఎమ్మెల్యే పర్యటించి రైతుకూలీల సమస్యలను తెలుసుకొని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తారని హామీ ఇచ్చారు.మరికొన్ని పొలాలలో ట్రాక్టర్‌తో దమ్ము చేశారు. రుణమాఫీ అయిందా అని రైతులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రైతు కూలీలు మాట్లాడుతూ మాతో కలిసి నాట్లు వేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుంది మాకు అందరికీ రుణ మాఫీ జరిగిందని రైతులు హర్షం వ్యక్తం చేశారు. రైతు శ్రేయస్సే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తమ్ముడబోయిన అర్జున్, పుట్టల కృపయా మాజీ సర్పంచ్ సతీష్, చంటి నాగరాజు రైతులు, రైతు కూలీలు, కాంగ్రెస్ నాయకులు, బీఎల్ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

- డ్రగ్స్ నిర్మూలనపై ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో అవగాహనా సదస్సు

నవతెలంగాణ-మునుగోడు



మాదకద్రవ్యాలకు మత్తుపదార్థాలకు విద్యార్థులు యువకులు దూరంగా ఉండాలి అని చండూరు సీఐ వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని చండూర్ రోడ్‌లో గల సత్య ఫంక్షన్లో ఎస్ఎఫ్ఐ, డీవైఎఫ్ఐ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదకద్రవ్యాల నిర్మూలనపై నిర్వహించిన అవగాహనా సదస్సుకు సిఐ వెంకటయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పోలీస్ యంత్రాంగం రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న డ్రగ్స్ లేని రాష్ట్రంగా తీర్చిదిద్దాలన్నదే పోలీసుల లక్ష్యం అని అన్నారు. విద్యార్థులు యువకులు డ్రగ్స్, గంజాయికి మాదకద్రవ్యాలకు మత్తు పదార్థాలకు దూరంగా ఉండాలన్నారు. విద్యార్థి వయసులో సరైన నిర్ణయాలు తీసుకోకపోతే జీవితాంతం అనేక ఇబ్బందులు పడాల్సిన పరిస్థితి వస్తుందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని పోలీస్ స్టేషన్‌లకి డ్రగ్స్ టెస్ట్ నిర్వహించే కిట్లుకూడ అందుబా టులోకి రావడం జరిగిందని తెలియజేశారు. డ్రగ్స్ నిర్మూలనపై ఎప్పటికప్పుడు ఇలాంటి సెమినార్లు ఎంతగానో ఉపయోగపడతాయని నల్లగొండ జిల్లా డ్రగ్స్ మాదక ద్రవ్యాలు మత్తు పదార్థాలు లేని జిల్లాగా చూడడమే ఎస్పీ, డీఎస్పీ ఏకైక లక్ష్యమని అందుకు విద్యార్థులు యువకులు మేధావులు విద్యావంతులు తమ వంతు సహాయ సహకారాలు అందించి పోలీస్ యంత్రాంగానికి సహకరించాలన్నారు. ఈ అవగాహన సదస్సు డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు కట్ట లింగస్వామి అధ్యక్షతన నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మునుగోడు ఎస్ఐ వేంకటేశ్వర్లు, ఎస్ఎఫ్ఐ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శులు మల్లం మహేష్, ఖమ్మంపాటి శంకర్, ప్రజానాట్యమండలి జిల్లా అధ్యక్షులు నాంపల్లి చంద్రమౌళి హై స్కూల్ ఇన్చార్జి ప్రిన్సిపల్ సత్తిరెడ్డి, డివైఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి మిర్యల భరత్, సిఐటియు మండల కన్వీనర్ వరికుప్పల ముత్యాలు, డివైఎఫ్ఐ జిల్లా కమిటీ సభ్యులు వంశీ, ఎస్ఎఫ్ఐ, డివైఎఫ్ఐ నాయకులు శివ, రాజు, ప్రేమ్ సాగర్, వివిధ పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

కూలిపోయే స్థితిలో ఎస్సీ హాస్టల్..

- నూతన భవనం నిర్మించాలని కేవీపీఎస్ ఆధ్వర్యంలో హాస్టల్ ముందు విద్యార్థులతో ధర్నా
- నిధులు కేటాయించాలని ఎమ్మెల్యేకు బహిరంగ లేఖ
- కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున

నవతెలంగాణ-మునుగోడు



ఎప్పుడు కూలిపోతుందో తెలియని ఎస్సీ హాస్టల్ స్థానంలో నూతన భవనం నిర్మించాలని డిమాండ్ చేస్తూ.. కేవీపీఎస్ ఆధ్వర్యంలో హాస్టల్ ముందు విద్యార్థులతో శుక్రవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాలడుగు నాగార్జున మాట్లాడుతూ.. పేద విద్యార్థుల వసతులకు, సంక్షేమం కోసం ప్రభుత్వాలు కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పుడే తప్ప ఆచరణలో అమలు చేయడం లేదని అన్నారు. మునుగోడు మండల కేంద్రంలో సంక్షేమ హాస్టల్లో (ఎస్సీబీసీ) అధ్యయన యాత్ర నిర్వహించారు. కూలిపోయే ప్రమాదంలో ఉన్న హాస్టల్‌ను చూసి వెంటనే అక్కడే విద్యార్థులతో కలిసి హాస్టల్ ముందు ధర్నా నిర్వహించారు. అనంతరం విద్యార్థుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హాస్టల్ వార్డెన్లకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మునుగోడు మండల కేంద్రంలోని ఎస్సీ బాలుర వసతిగృహం పూర్తిగా శిథిలావస్థలో ఉందని, విద్యార్థులపై ఎప్పుడు కూలిపోతుందో తెలియని పరిస్థితిలో హాస్టల్ భవనం ఉందన్నారు. తక్షణమే ఉన్నతాధికారులు స్పందించి శిథిలావస్తలో ఉన్న భవనం స్థానంలో నూతన భవన నిర్మాణంకు నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. శిథిలావస్థలో ఉన్న భవనంలో హాస్టల్లో కొనసాగించకుండా ప్రయివేట్ బిల్డింగ్‌లోకి మార్చాలని డిమాండ్ చేశారు. హాస్టల్లో వి ద్యార్థులు ఉండే గదులకు కనీసం తలుపులు లేవని కిటికీలు లేవని తలుపులకు చెక్కలు, రేకులు, చెద్దర్లు, అడ్డం పెట్టుకొని వి ద్యార్థులు చదువుకుంటున్న పరిస్థితి దాపరిచిందని మండిపడ్డారు. చాలా దౌర్భాగ్య స్థితిలో వారి పరిస్థితిలు ఉన్నాయని అన్నారు. హాస్టల్ పూర్తిగా శిథిలావస్థలో ఉండడంతో పాములు, కుక్కలు, ఎలుకలతో విద్యార్థులకు ప్రాణహాని ఉందని అన్నారు. ఇప్పటికైనా మునుగోడు శాసనసభ్యులు రాజగోపాల్‌రెడ్డి ఎస్సీ హాస్టల్‌ను సందర్శించి పరిస్థితులు పరిశీలించాలని కోరారు. నూతన భవనానికి నిధులు కేటాయించి పూర్తి చేయించాలని కోరారు. విద్యార్థులకు మంచినీటి సౌకర్యం కల్పించాలన్నారు. అనంతరం బీసీ హాస్టల్ సందర్శించారు. విద్యార్థులకు సరిపడా భవనం లేదని ఇరుకైన భవనంగా ఉందని కనీసం ఆటలు ఆడుకోవడానికి స్థలం లేదని బట్టలు ఉతకడానికి వాష్ ఏరియా కూడా లేదని తెలిపారు. బాత్రూం డోర్లు పోయినప్పటికీ వెంటనే పెట్టించుటకు కృషి చేయకపోవడం ఏమిటని ప్రశ్నించారు. నాణ్యమైన భోజనం అందించాలని కోరారు. ప్రతిరోజు ఉదయం అన్నము వండి పెట్టడం మానుకొని అవసరమైన టిఫిన్లు మెనూ ప్రకారంగా పెట్టాలన్నారు. విద్యార్థులకు ప్లేట్లు, గ్లాసులు, పెట్టెలు, బట్టలు, నోట్ పుస్తకాలు, చద్దర్లు, చెప్పులు, కాస్మోటిక్ బిల్లులు, పంపిణీ చేయాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ సి నారాయణ రెడ్డి మునుగోడు హాస్టల్లో సందర్శించాలని కోరారు. సంక్షేమ హాస్టల్లో అధ్యయన యాత్ర ఈనెల 30 వరకు జిల్లా వ్యాప్తంగా జరుగుతుందని తెలిపారు. అనంతరం సంక్షేమ హాస్టల్స్ కమిటీ ఏర్పాటు చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా ఉపాధ్యక్షులు బొట్టు శివకుమార్ మునుగోడు మండల కార్యదర్శి వంటేపాక అయోధ్య తదితరులు పాల్గొన్నారు.

భూగర్భజలాల సుస్థిర యాజమాన్యంలో విద్యార్థుల పాత్ర కీలకం

- సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ రీజినల్ డైరెక్టర్ కృష్ణమూర్తి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

భూగర్భ జలాల సుస్థిర యాజమాన్యంలో విద్యార్థుల పాత్ర కీలకం. అని సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డ్ రీజినల్ డైరెక్టర్ జి కృష్ణమూర్తి పేర్కొన్నారు. మహాత్మా గాంధీ విశ్వవిద్యాలయం జియాలజీ విభాగం మరియు సెంట్రల్ గ్రౌండ్ వాటర్ బోర్డు సంయుక్త ఆధ్వర్యంలో నిర్వహించిన భూగర్భ జలవనరుల సుస్థిర యాజమాన్యం నలగొండ జిల్లా పరిశీలన అంశంపై జరిగిన మూడు రోజుల శిక్షణా కార్యక్రమాలు శుక్రవారం ముగింపు సమావేశంలో ఆయన మాట్లాడుతూ భూగర్భ జలాల సుస్థిర యాజమాన్యంలో సవాళ్లను అధిగమించేందుకు విలువైన మానవ వనరుల అవసరాన్ని గుర్తించి విశ్వవిద్యాలయ వేదికగా నిష్ణాతులను తయారు చేయడం తమ ప్రధాన ఉద్దేశంగా పేర్కొన్నారు. భూగర్భ జలాల పరిరక్షణ ప్రధాన ఇతివృత్తంగా సాగిన మూడు రోజుల శిక్షణ కార్యక్రమంలో 15 అంశాలను కూలంకుషంగా చర్చించడంతోపాటు క్షేత్రస్థాయిలో ప్రయోగాలను సైతం విద్యార్థులకు వివరించినట్లు తెలిపారు. దేశంలోనే మొట్టమొదటిగా తెలంగాణ భూగర్భ జలాల అట్లాస్‌ను దక్షిణ ప్రాంత కార్యాలయం తయారు చేయడం గర్వకారణం అని యువ శాస్త్రవేత్తలకు ఇది ఎంతగానో ఉపకరిస్తుందని తెలిపారు. అనంతరం మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఓఎస్డి టు విసి ఆచార్య కొప్పుల అంజిరెడ్డి సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా ప్రేమ్సాగర్, జియాలజీ విభాగం అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి ఆంజనేయులు, మచ్చేందర్, సుధాకర్ వెంకటేష్, శాస్త్రవేత్తలు రాణి, విట్టల, యాదయ్య, రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

రైతు ప్రభుత్వమని నిరూపించుకున్న కాంగ్రెస్

నవతెలంగాణ-వేములపల్లి



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌ను బట్టి రైతు ప్రభుత్వంగా కాంగ్రెస్ నిరూపించుకుందని జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముదిరెడ్డి నర్సిరెడ్డి అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లతో అధిక శాతం నిధులు రైతాంగానికి కేటాయించిందన్నారు. గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వాస్తవానికి దూరంగా ఉందన్నారు.ఎన్నికల్లో హామీలు అమలు చేసే విధంగా చిత్తశుద్ధితో ప్రభుత్వం పని చేస్తుందన్నారు. బడ్జెట్‌లో రైతు రుణమాఫీకి పెద్ద పీట వేసిందన్నారు.ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు తంగెళ్ల సత్తిరెడ్డి,పార్టీ మండల అధ్యక్షుడు కాంతారెడ్డి, మాజీ వైస్ఎంపీపీ ఎల్లారెడ్డి,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పుట్టల కృపయ్య ,మాజీ సర్పంచ్ నాగవల్లి మధు, పుట్టల శ్రీనివాస్, పెద్దవెంకన్న వినోద్, గిరి, చంటి,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-చిట్యాలటౌన్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో ఎస్సీలకు నిధులు కేటాయించలేదని చిట్యాల పట్టణ కేంద్రంలో బీజేపీ ఎస్సీ మోర్చా ఆధ్వర్యంలో శుక్రవారం రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ మోర్చా ప్రధాన కార్యదర్శి నగరికంటి మొగులయ్య, రాష్ట్రకార్యదర్శి మాస శ్రీనివాస్, జోగు శేఖర్, జిట్ట విష్ణు, పాల రవి వర్మ తదితరులు పాల్గొన్నారు.

అస్సాంలో అనారోగ్యంతో జవాన్ మృతి

నవతెలంగాణ-హాలియా



దేశానికి సేవ చేయాలన్న సంకల్పంతో ఆర్మీలో చేరి ఓ జవాన్ అనారోగ్యంతో ప్రాణాలు విడిచిన ఘటన అస్సాం రాష్ట్రంలో చోటుచేసుకుంది. వివరాల్లోకి వెళితే... నల్లగొండ జిల్లా అనుముల మండలంలోని మదారిగూడెం గ్రామానికి చెందిన ఈరేటి యాదయ్య పార్వతమ్మ మూడో సంతానమే ఈరేటి మహేష్ (25). అయితే, ఇటీవల కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన అగ్నిపర్ పథకంలో భాగంగా 2022లో సూర్యాపేటలో జరిగిన సెలక్షన్లలో మహేష్ ఎంపికయ్యారు. కాగా రెండేండ్లుగా అస్సాంలోని దబీర్మట్ ప్రాంతంలో సైనికభద్రతా దళాల్లో విధులు నిర్వర్తిస్తున్నాడు. కాగా ఈనెల 9న మహేష్‌కు తీవ్రమైన జ్వరంతో ఛాతిలో నొప్పి వచ్చి తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. దీంతో అధికారులు స్థానికంగా ఉన్న సైనిక ఆస్పత్రికి తరలించగా అక్కడ వారం రోజుల పాటు చికిత్స అందజేశారు. పరిస్థితి విషమి ంచడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించారు. మహేష్ ఛాతిలో నొప్పి అధికంగా ఉందని చెప్పడంతో వైద్యులు తీవ్రంగా శ్రమించినప్పటికీ ఫలితం లేకపోయింది. గురువారం రాత్రి మహేష్ చికిత్స పొందుతూ మృతి చెందారు. మహేష్ మృతదేహాన్ని సైనికలాంఛనాల ప్రకారం ప్రత్యేక హెలికాప్టర్ ఇవాళ సికింద్రాబాద్‌కు తీసుకు రానున్నట్లుగా తెలుస్తోంది.

కుటుంబంలో ఇద్దరూ సైనికులే..

విధి నిర్వహణలో మృతి చెందిన ఈరేటి మహేష్ తండ్రి యాదయ్యకు ముగ్గురు సంతానం కాగా రెండో కుమారుడు ఈరేటి నరేష్ గత 2019 సంవత్సరంలో మిలటరీలో చేరాడు. నరేష్ జమ్ము కాశ్మీర్‌లోని మహర్లో భద్రతాదళాల్లో విధులు నిర్వర్తిస్తున్నాడు.అన్న సైనికుడు కావడంతో తాను కూడా దేశానికి సేవ చేస్తానని మహేష్ 2022 సంవత్సరంలో అగ్నిపథ్ పథకంలో భాగంగా ఉద్యోగం సాధించాడు.

మదారిగూడెంలో విషాదఛాయలు

గ్రామానికి చెందిన ఈరేటి మహేష్ ఆర్మీలో పనిచేస్తూ మృతి చెందడం పట్ల గ్రామంలో ఒక్కసారిగా విషాదఛాయలు అలముకున్నాయి. విషయం తెలుసుకున్న గ్రామస్తులు పెద్దఎత్తున మహేష్ ఇంటి వెళ్లి కుటుం బసభ్యులను ఓదార్చుతున్నారు. దేశ భద్రత కోసం ప్రాణాలను సైతం లెక్క చేయకుండా బాధ్యతలు నిర్వహించిన మహేష్ తమ గ్రామానికి ఎంతో గర్వ కారణమని గ్రామస్తులు పేర్కొన్నారు. కుమారుడి అకాల మృతితో మహేష్ తల్లి పార్వతమ్మ గుండెలు అవిసేలా రోదిస్తుండటం అక్కడున్న వారిని కంటతడి పెట్టిస్తోంది.

కార్మిక వ్యతిరేక బడ్జెట్

- మెనిఫెస్టోలో ఇచ్చిన వాగ్దానాల అమలును విస్మరించిన కాంగ్రెస్
- సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి.సలీం

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



తెలంగాణ అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ కార్మిక వ్యతిరేక బడ్జెట్‌గా ఉందని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు ఎండి సలీం ఆరోపించారు. శుక్రవారం సీఐటీయూ నల్లగొండ పట్టణ విస్తృత స్థాయి సమావేశం దొడ్డి కొమరయ్య భవన్లో జరిగింది. ఈ సందర్భంగా సలీం మాట్లాడుతూ కాంట్రాక్ట్, అవుట్ సోర్సింగ్ ఉద్యోగుల రెగ్యులరైజేషన్ ప్రస్తావన గాని ప్రభుత్వ ఉద్యోగులకు రెండో పిఆర్సి ప్రకటన గాని చేయకపోవడం విచారకరమని అన్నారు. ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో కార్మికుల సంక్షేమం కోసం పెట్టిన అంశాలు ఈ బడ్జెట్ లో లేవని పేర్కొన్నారు. కార్మికుల సంక్షేమం కనీస వేతనాల అమలు కోసం కార్మికులు పెద్ద ఎత్తున పోరాటాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య మాట్లాడుతూ అసంఘటిత రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు ఉచిత బస్సు ప్రయాణం పథకం ద్వారా నష్టపోయిన ఆటో డ్రైవర్లకు ఆర్థిక సహకారం హమాలీలకు సంక్షేమ బోర్డు ప్రభుత్వ రంగ సంస్థల్లో పనిచేస్తున్న హమాలీలను 4వ తరగతి ఉద్యోగులుగా గుర్తింపు కోసం ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో బడ్జెట్లో తెలుపలేదని అన్నారు. అర్హులైన పేద కార్మికులందరికీ ఇంటి నిర్మాణానికి 10 లక్షలు కేటాయించాలని డిమాండ్ చేశారు. సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు కే. విజయలక్ష్మి, సలివోజు సైదాచారి, పల్లె నగేష్, సాగర్ల యాదయ్య, ఆవురేశు మారయ్య, కత్తుల యాదయ్య, గంజి నాగరాజు, జేరిపోతుల సైదులు, బచ్చలకూరి గురువయ్య, దేవరపల్లి వెంకట్ రెడ్డి, సాగర్ల మల్లయ్య, భీమనపల్లి శంకర్, కె సముద్రమ్మ, పెరిక కృష్ణ, కట్టా శంకరయ్య మెరుగు యాదయ్య, దొమ్మటి సైదులు, లింగయ్య, మంద్ర శ్రీను, దాసోజు ప్రభుచారి తదితరులు పాల్గొన్నారు.

విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-చండూరు



కేంద్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన చేతి వృత్తిదారులు విశ్వకర్మ పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని బీజేపీ చండూరు ఇన్చార్జి దర్శన వేణు కుమార్ తెలిపారు. శుక్రవారం స్థానిక శిలా అనసూయ గార్డెన్‌లో చండూరు బీజేపీ పట్టణ అధ్యక్షుడు పందుల సత్యం గౌడ్ అధ్యక్షతన జరిగిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఉపాధ్యక్షులు సోమ నరసింహ,రాష్ట్ర ఒబిసి మోర్చ అధికార ప్రతినిధి కోమటి వీరేశం, అసెంబ్లీ కో కన్వీనర్ కాసాల జనార్ధన్ రెడ్డి,జిల్లా అధికార ప్రతినిధి నకేరికంటి లింగుస్వామి గౌడ్,సింగిల్ విండో డైరెక్టర్ బోడ ఆంజనేయులు, భూతరాజు శ్రీహరి, సోమ శంకర్, బొబ్బిలి శివ, ఉమ్మడి వెంకటాచారి, తడకమల్ల శ్రీధర్, గండు శ్రీకాంత్, కటకం నరేష్, మదగోని నాగార్జున,కరింగు శంకరయ్య, ఇరిగి ఆంజనేయులు,పెర్ల గణేష్,భూతరాజు స్వామి, పాల్గొన్నారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
సూర్యాపేట
శనివారం | జులై 27, 2024 | www.navatelangana.com

'బీజేపీతో రాష్ట్రానికి తీరని అన్యాయం'



నవతెలంగాణ-చిలుకూరు

తెలంగాణ రాష్ట్రానికి కేంద్రంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం తీరని అన్యాయం చేసిందని జిల్లా రైతు సంఘం ప్రధాన కార్యదర్శి దొడ్డ వెంకటయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో కౌలు రైతుల నూతన కమిటీని ఎన్నిక చేసిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం బడ్జెట్లో బీహార్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు తప్ప ఏ రాష్ట్రానికి న్యాయం చేయలేదన్నారు. వ్యవసాయ రంగాన్ని మోసం చేశారని మద్దతు ధర గ్యారెంటీ చట్టం ఒసే లేదని కౌలు రైతులకు జాబ్ కార్డులు మంజూరు చేయాలని 2011 చట్టం ప్రకారం కౌలు కార్డులలో బ్యాంకులో పంట రుణాలు ఇవ్వాలన్నారు. అనంతరం నూతన కమిటీ అధ్యక్షులుగా కొండా వెంకయ్య ఉపాధ్యక్షులుగా పిల్లుట్ల కనకారావు కార్యదర్శి ఎలగొండ ప్రభాకర్ కోశాధికారి కేతిరెడ్డి నాగిరెడ్డి కమిటీ సభ్యులుగా అల్లి వీరబాబు పుట్టపాక సత్యనారాయణ సుల్తాన్ అచ్చయ్య సిద్ధల రాంబాబు మాదాస్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

30న చలో హైదరాబాద్‌కు పిలుపు

నవతెలంగాణ-మఠంపల్లి



పెండింగ్‌లో ఉన్న వేతనాలను వెంటనే ఇవ్వాలని, మల్టీపర్పస్ విధానం రద్దు చేయాలని కోరుతూ ఈనెల 30న చేపట్టిన చలో హైద్రాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీలం శీను పిలుపునిచ్చారు. శుక్రవారం మండల గ్రామపంచాయతీ కార్మికుల సమావేశంలో మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, నెలల తరబడి వేతనాలు రాకపోవడంతో ఇల్లు గడిచే పరిస్థితిలో లేదన్నారు. జీతాలకు స్పెషల్ గ్రాంట్ ఏర్పాటు చేయాలని, మల్టీ పర్పస్ విధానం రద్దు చేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని కనీస వేతనం 26 వేల రూపాయలను నిర్ణయించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమాల్లో సిఐటియు మండల కన్వీనర్ షేక్ రస్మియా, మండల అధ్యక్ష, కార్యదర్శులు భూక్య సైదానాయక్, బత్తుల వీరస్వామి, మామిడి అంజయ్య, బాలచౌరి, గురువారెడ్డి, దేవదానం, మైసయ్య, బిక్షం, కోటేశ్వరరావు, నాగలక్ష్మి, జోస్ పాల్గొన్నారు.

సాగర్ ఆయకట్టు రైతుల్లో చిగురిస్తున్న ఆశలు

నవతెలంగాణ-హుజూర్‌నగర్



కృష్ణానది పరివాహక ప్రాంతంలో గత కొన్ని రోజులుగా కురుస్తున్న వర్షాలతో నాగార్జునసాగర్ రైతులు వ్యవసాయం పట్ల ఆశలు చిగురిస్తున్నాయి. కృష్ణానదిపై ఎగువన ఉన్న జలాశయాలు ఆల్మట్టి నారాయణపూర్ జూరాల, శ్రీశైలం ప్రాజెక్టులు పూర్తిగా నిండటంతో శ్రీశైలం నుండి సాగర్‌కు 11 గేట్లు ఎత్తి వరద నీటిని విడుదల చేస్తున్నారు. దీంతో నాగార్జునసాగర్ కుడి ఎడమకాల పరిధిలోని రైతులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సాగర్ ఎడమ కాలువ పరిధిలో రెండు లక్షల పైగా ఆయకట్టు సేద్యమవుతోంది. గత సంవత్సరం కృష్ణా పరివాహక ప్రాంతంలో సరైనటువంటి వర్షాలు లేకపోవడం వలన ఎగువన ఉన్న ప్రాజెక్టులు నిండక పోవడంతో నీరు కిందకు వదలలేదు నాగార్జునసాగర్‌లో నీరు లేకపోవడం వలన వదిలి అవకాశం లేదని ఆయకట్టు పరిధిలోని రైతులు లక్షల రూపాయలు వెచ్చించి బోర్లు బావులు తవ్వించుకోవడం జరిగింది అయినప్పటికీ నీరు అడుగంటి పోవటంతో వారి ఆశలు నెరవేరలేదు ప్రస్తుతం ఖరీఫ్ సీజన్ కావడంతో ఇప్పటికే బావులు బోర్ల కింద రైతులు నార్లు పోసుకొని నీరు కోసం ఎదురుచూస్తున్నారు సాగర్లోకి నీరు వస్తుండడం ఖరీఫ్లో పూర్తిస్థాయిలో వరి పంట సేద్యం చేసుకోవచ్చని రైతుల్లో ధైర్యం వచ్చింది అందుకు అనుగుణంగా వ్యవసాయ పనులు మొదలు పెడుతున్నారు ఇప్పటికే నార్లు పోసుకొని దుక్కులు దున్నుకొని సిద్ధంగా ఉన్నారు ఆగస్టు నెల మొదటి వారంలో నాగార్జునసాగర్ నుండి నీరు వదిలే అవకాశం ఉంది అందుకు అనుగుణంగా అధికారులు కూడా కసరత్తు చేస్తున్నట్టు తెలిసింది ఖరీఫ్ పంట మరింత ఆలస్యం కాకుండా నీటిని సకాలంలో విడుదల చేసినట్లయితేనే రైతులకు నష్టం వాటిల్లకుండా ఉంటుంది సకాలంలో పంటలు కూడా చేతికి అందుతాయి దీంతో రైతుల పంటలకు చీడపీడల ఆశించకుండా ఎక్కువ పెట్టుబడులు కాకుండా పంటలు చేతికి వచ్చే అవకాశం ఉంది ఇప్పటికే ఆయకట్టు పరిధిలోని రైతులు సాగర్ నీటిని విడుదల చేసి ముందుగా చెరువులు కుంటలు నింపాలని దాంతో అడుగంటిన భూగర్భ జలాలు పెరుగుతాయి అంటున్నారు అనంతరం పూర్తిస్థాయిలో సాగర్ నీటిని పంట చేతికి వచ్చేంతవరకు విడుదల చేయాలని కోరుతున్నారు గత సంవత్సరం ఆయకట్టు పరిధిలో 25 శాతానికి మించి వ్యవసాయ భూములు సాగు కాలేదు వానాకాలం కొంత మేరకు సాగు అయినప్పటికీ రెండవ పంట రబీలో పంట చేతికొచ్చే దశలో భూగర్భ జలాలు అడుగంటిపోయి సరైన నీరు అందగా రైతులు పెట్టిన పెట్టుబడులే చేతికి అందక ఆర్థికంగా నష్టపోయారు నీటి విడుదలలో ఆలస్యం చేయకుండా అధికారులు సరైన నిర్ణయం తీసుకొని వెంటనే కాలువలకు నీటిని విడుదల చేయాలని పలువురు రైతులు రైతు సంఘాల నాయకులు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు.

ఇంట్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలి

- మున్సిపల్ చైర్‌పర్సన్ పెరుమాళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్

నవతెలంగాణ-సూర్యాపేట



సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ప్రజలు తమ నివాసాల్లో నీరు నిల్వ ఉండే డ్రమ్ములు, ఎయిర్ కూలర్లు, వాటర్ స్టోరేజ్ ట్యాంకులు తదితర వాటిని ప్రతి శుక్రవారం ఒకసారి ఖాళీ చేసి వాటిని పొడిగా ఉంచుకోవాలని మున్సిపల్ చైర్ పర్సన్ పెరుమళ్ళ అన్నపూర్ణ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఫ్రైడే డ్రై డే ప్రోగ్రాంలో భాగంగా శుక్రవారం స్థానిక 25 వార్డ్‌లో కౌన్సిలర్ ఆకుల కవిత లవకుశ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆమె ఇంటింటికీ తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ బి శ్రీనివాస్, బిఆర్ఎస్ నాయకులు ఆకుల లవకుశ,సానిటరీ ఇన్స్పెక్టర్ సారగండ్ల శ్రీనివాస్, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ శివప్రసాద్, మెప్మా టిఎంసి శ్వేత, వార్డు జవాన్ కామ్రుద్దీన్, 25వ వార్డు టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు శ్రీపాది జానకి రాములు, భైరు వెంకన్న, ఇండస్ స్కూల్ ప్రిన్సిపాల్, శానిటేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ట్రస్ట్ ఆధ్వర్యంలో.. అంత్యక్రియలు

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణ పరిధిలోని తమ్మర పేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన తూములూరి వంశీకృష్ణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ బస్టాండ్ ఏరియాలో కాలం గడుపుతూ శుక్రవారం తెల్లవారుజామున మృతి చెందాడు. అంత్యక్రియలు నిర్వహించేందుకు ఎవరూ ముందుకు రాకపోవడంతో విషయం తెలుసుకున్న పట్టణ స్వర్ణ భారతి చారిటబుల్ ట్రస్ట్ అధ్యక్షులు గాదం శెట్టి శ్రీనివాసరావు, ట్రస్ట్ సభ్యులు, వంశీకృష్ణ దూరపు బంధువులు, మిత్రులు, స్థానిక బిజెపి నాయకుల సహకారంతో ప్రభుత్వ ఆసుపత్రి నుండి వైకుంఠ రథంపై తీసుకెళ్లి బాలాజీ నగర్ స్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించారు. ఉన్నతమైన చదువులు చదివిన వంశీకృష్ణ ఆరోగ్యంగా ఉన్న రోజుల్లో ఎందరో పేదలకు రేషన్ కార్డులు, ప్రభుత్వ పథకాలు అందించి నిస్వార్థంగా సేవ చేశారని వారు చేసిన సేవలను పలువురు స్మరించారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ అధ్యక్షులు గాదంశెట్టి శ్రీనివాసరావు, కోశాధికారి ఇరుకుళ్ల చెన్నకేశవరావు,జాయింట్ సెక్రటరీ యాద సుధాకర్,బిజెపి సీనియర్ నాయకులు కనగాల వెంకటరామయ్య, నూనె. సులోచన, కనగాల నారాయణ, అక్కిరాజు యశ్వంత్, వంగవీటి శ్రీనివాసరావు, రాయపూడి వెంకటనారాయణ, బంధువులు రేపాల నాగేందర్, గోపి, కిషోర్ పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలి

- మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల

నవతెలంగాణ-కోదాడరూరల్

భావితరాలకు స్వచ్ఛమైన గాలిని అందించాలంటే ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి సంరక్షించాలని మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని ప్రమీల అన్నారు. శుక్రవారం పట్టణంలోని 3, 5, 6 వార్డుల్లో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన వన మహోత్సవం కార్యక్రమాన్ని కమిషనర్ రమాదేవి స్థానిక వార్డు కౌన్సిలర్లు కందుల కోటేశ్వరరావు, చంద్రశేఖర్ లతో కలిసి కార్యక్రమాన్ని ప్రారంభించి మొక్కలు నాటారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వాతావరణంలో కాలుష్యం తగ్గాలంటే ప్రతి ఒక్కరు చెట్లను నాటాలని పిలుపునిచ్చారు. వార్డుల్లో మహిళలకు మొక్కలను పంపిణీ చేశారు. అనంతరం సీజనాల్ వ్యాధులు, దోమలు వ్యాప్తి చెందకుండా దోమల మందును పిచికారి చేశారు. ఈ కార్యక్రమంలో డిఈ రాజ్యలక్ష్మి, ఏ ఈ అంజలి శానిటరీ ఇన్ స్పెక్టర్ యాదగిరి, ఈ భవాని, రవీందర్, నాగరాజు ఆశ వర్కర్లు, ఆర్పీలు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలి

- రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



బడ్జెట్‌ను సవరించి విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించి, జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని పీవైఎల్ రాష్ట్ర కార్యదర్శి కోలా లక్ష్మినారాయణ, పీడీఎస్‌యు రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలెబోయిన కిరణ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని 60 ఫీట్ రోడ్డులో విద్యా, నిరుద్యోగ అంశాలను గాలికి వదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేసి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాటలాడుతూ రేవంత్ రెడ్డి నేతృత్వంలో కాంగ్రెస్ సర్కార్ తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో 2024-25 వార్షిక బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. రెండవసారి నూతనంగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వ బడ్జెట్‌పై నిరుద్యోగులు, విద్యార్థులు గంపెడంతా ఆశలు పెట్టుకున్నారని తెలిపారు. కానీ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన బడ్జెట్‌ను చూస్తే ఉసురుమనేలా ఉందన్నారు. రాష్ట్ర బడ్జెట్‌ను పరిశీలిస్తే నిరుద్యోగం, విద్యా అంశాలను గాలికి వదిలేసినట్లు కనిపిస్తుందన్నారు. మొత్తం తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ రూ.2,91,159 కోట్లు కాగా.. దీనిలో కేవలం 21,292 కోట్లు విద్యారంగానికి కేటాయించడం ఏంటని వారు విమర్శించారు. విద్యార్థులకు ఇవ్వవలసిన సుమారు 8000 కోట్ల ఫీజు రియంబర్స్మెంట్స్ స్కాలర్షిప్స్ ఇవ్వడానికి ప్రభుత్వం దగ్గర ఎలాంటి ప్రణాళికలు లేవు కనీసం వాటి ఊసే ఎత్తలేదన్నారు. నిరుద్యోగ సమస్యను పరిష్కరించడానికి జాబ్ క్యాలెండర్‌ను విడుదల చేసి స్పష్టమైన విధివిధానాలను తయారు చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని యెడల ఈ నెల 31 నా వేలాదిమంది విద్యార్థి యువకులతో కలిసి అసెంబ్లీ ముట్టడి కార్యక్రమాన్ని నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం పీడీఎస్‌యు, పివైఎల్ నాయకులు జిల్లా అధ్యక్షులు పుల్లూరి సింహద్రి, రాష్ట్ర ఉపాధ్యక్షులు గొర్రెపాటి రమేష్, జిల్లా కోశాధికారి బండి రవి, వీరబోయిన లింగయ్య, దండి ప్రవీణ్, ఉపేందర్, వినోద్, రాజు, మధు పాల్గొన్నారు.

హామీలకు ప్రభుత్వం కట్టుబడి ఉంది

నవతెలంగాణ-తుంగతుర్తి



ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలకు తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని ఉమ్మడి నల్గొండ జిల్లా డీసీసీబీ డీసీఎంఎస్ డైరెక్టర్ గుడిపాటి సైదులు అన్నారు. తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవా సహకార సంఘం కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన పాలకవర్గం సమావేశంలో మండలంలో సొసైటీ కింద 507 మంది రైతులకు గాను రూ.2,48,98,197 కోట్లు రుణమాఫీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సీఎం రేవంత్ రెడ్డికి పాలకవర్గం కృతజ్ఞతలు తెలిపి మాట్లాడారు. కొత్తగా రుణం తీసుకోవాల్సిన రైతులకు ఎకరానికి రూ.45 వేల చొప్పున రూ.1.50 లక్షల వరకు రుణం అందజేయనున్నట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో సొసైటీ వైస్ చైర్మన్ మోడెం శ్రీలత, అసిస్టెంట్ మేనేజర్ షరీఫ్, డైరెక్టర్లు యాదగిరి, రామచంద్రు, మజీదు, బిక్షం రెడ్డి,రవీందర్ రెడ్డి, యాకయ్య, ఈదప్ప, రామ నర్సమ్మ, పూలమ్మ, చాంప్లా నాయక్, సొసైటీ కార్యదర్శి వెంకటేశ్వర్లు, సొసైటీ సిబ్బంది యాదగిరి, మహేష్, ఉమేష్ పాల్గొన్నారు.

వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ దివస్

నవతెలంగాణ-సూర్యాపేట



వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కార్గిల్ దివస్‌ను నిర్వహించారు. శుక్రవారం స్థానిక కల్నల్ సంతోష్ బాబు విగ్రహం వద్ద కార్గిల్ యుద్ధంలో వీరమరణం పొందిన గోపయ్య చారితో పాటు పలువురు సైనికులకు కొవ్వొత్తులతో శ్రద్ధాంజలి ఘటించారు. ఈ సందర్భంగా వాసవి క్లబ్ అధ్యక్షులు చల్ల లక్ష్మయ్య మాట్లాడారు. కార్గిల్ యుద్ధం జరిగి 25 సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా కార్గిల్ దివస్ నిర్వహించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ గవర్నర్ రాచర్ల కమలాకర్, ఆర్ సి మీలా వాసుదేవ్ ,జెడ్సి బెలిదే శ్రీనివాస్, పబ్బతి వేణుమాధవ్, కలకోట లక్ష్మయ్య, పబ్బతి ప్రవీణ్, రాచకొండ శ్రీనివాస్, మిట్టపల్లి రమేష్, జూలకంటి నాగరాజు ,పాలవరపు శ్రీశైలం, తోట రమేష్, సోమ ఉపేందర్, బిక్కుమల్ల కృష్ణ, శ్రీ వాసవి సేవాసమితి జిల్లా కన్వీనర్ బచ్చు పురుషోత్తం తదితరులు పాల్గొన్నారు.

కోదాడరూరల్: దేశం కోసం ప్రాణాలు అర్పించిన సైనికుల త్యాగాలు చిరస్మరణీయమని ఇండియన్ వెటరన్ ఆర్గనైజేషన్ స్టేట్ కోఆర్డినేటర్, జిల్లా అధ్యక్షులు డా మధుసూదన్ రావు అన్నారు. శుక్రవారం కార్గిల్ విజయ్ దివాస్ సందర్భంగా పట్టణంలోని సూర్యాపేట రోడ్డులో ప్రధాన రహదారిపై కార్గిల్ యుద్ధంలో పోరాడి అమరుడైన గోపయ్య చారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో ప్యాట్రన్ గుండపునేని నాగేశ్వరరావు, పిఆర్వో శేకు రమేష్, సత్యనారాయణ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కారించాలి



- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నేడు చలో కలెక్టరేట్
- రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ

నవతెలంగాణ-సూర్యాపేట

విద్యారంగ సమస్యలను పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ భారత విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో నేడు(శనివారం) చలో కలెక్టరేట్ కార్యాక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్‌వర్మ తెలిపారు. శుక్రవారం స్థానిక వియన్ భవన్‌లో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన బడ్జెట్లో విద్యారంగానికి తీవ్రమైన నష్టం జరిగిందన్నారు. రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న స్కాలర్షిప్స్, ఫీజు రియంబర్స్మెంట్ ఎనిమిది వేల కోట్ల రూపాయలు బకాయిలు ఉన్నాయన్నారు. దీని ద్వారా విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తక్షణమే స్కాలర్షిప్, ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సంక్షేమ వసతి గృహాలలో సీట్ల సంఖ్యను పెంచి వసతి గృహాలకు ,గురుకులాలకు పక్కా భవనాల నిర్మించాలన్నారు. ప్రైవేట్ కార్పొరేట్ విద్యాసంస్థల్లో ఫీజుల దోపిడీని అరికట్టాలన్నారు. విద్యాసంస్థల్లో , గురుకులాల్లో విద్యార్థుల అనుమానస్పద మృతుల పట్ల సమగ్ర విచారణ చేపట్టాలని డిమాండ్ చేశారు. డిమాండ్లతో నిర్వహిస్తున్న చలో కలెక్టరేట్ కార్యక్రమంలో వేలాది మంది విద్యార్థులు పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి బానోత్ వినోద్ కుమార్, ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు కంపసాటి విష్ణు, ధరావత్ తన్వేష్ , అక్కినపల్లి వినయ్ తదితరులు పాల్గొన్నారు.

మురుగు కాలువల పరిశుభ్రతకు పంపులు పంపిణీ

నవతెలంగాణ-చిలుకూరు

గ్రామాలలో మురుగు కాలవల పరిశుభ్రతకు పంపులతో ఎప్పటికప్పుడు క్లీన్ చేయాలని మండల ఎంపీడీవో గిరిబాబు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో ప్రభుత్వం నుండి వచ్చిన నాలుగు పంపులను ప్రారంభించిన సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలోని బేతవోలు గ్రామపంచాయతీకి ఒక పంపు నారాయణపురం గ్రామపంచాయతీకి ఒక పంపు రామాపురం గ్రామపంచాయతీకి ఒక పంపు చొప్పున 4 మేజర్ గ్రామపంచాయతీలకు విభజన చేయటం జరిగిందన్నారు పంచాయతీ పరిధిలోని మురుగు కాలువలను ఎప్పటికప్పుడు పంపులతో పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ ఇబ్రహీం గ్రామ కార్యదర్శి షరీఫుద్దీన్ గ్రామ సీనియర్ అసిస్టెంట్ ధర్మయ్య ప్రాథమిక ఆరోగ్య కేంద్రం జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాస్ పాల్గొన్నారు.

దరఖాస్తులకు ఆహ్వానం

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

2024-25 విద్యా సంవత్సరంలో న్యాయవాద వృత్తిలో మూడు సంవత్సరాల శిక్షణ కొరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని యస్‌సి కులానికి చెందిన న్యాయవాద పట్టభద్రులు నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తులు చేసుకునేందుకు చివరి తేదీ ఈనెల 31 వరకు పొడిగించినట్లు తెలిపారు. ఈ శిక్షణకు న్యాయ శాస్త్రములో డిగ్రీ ఉత్తీర్ణులై వారు తల్లిదండ్రుల వార్షిక ఆదాయం రూ 2.00 లక్షలకు మించకుండా ఆదాయం ఉన్న ఎస్‌సి అభ్యర్థులు అర్హులు అని తెలిపారు. శిక్షణ సమయంలో రూ 3,000 ల చొప్పున స్టైఫండ్. పుస్తకాల కొనుగోలుకు ఒకసారి మాత్రమే రూ 50,000 చెల్లిస్తారని తెలిపారు. దరఖాస్తులను https://telanganaepass.cgg.gov.in ఆన్లైన్ నందు మాత్రమే చేసుకోవాలన్నారు. అభ్యర్థులు పూర్తి బయోడేటాతో పాటు ఈ సంవత్సరం కులం, ఆదాయం మీ సేవ ద్వారా పొందిన పత్రాలు, డిగ్రీ మార్కుల జాబితా బార్ కౌన్సిల్ నమోదు పత్రాలు జత చేసి జిల్లా షెడ్యూల్ కులముల అభివృద్ధి శాఖ నల్లగొండ కార్యాలయంలో సమర్పించాలని పేర్కొన్నారు.

దండం పెడతాం.. పాఠశాలకు టీచర్లను పంపండి

- గిరిజన ప్రాంత విద్యార్థుల వేడుకోలు

నవతెలంగాణ-తుంగతుర్తి



'కలెక్టర్ గారు మీకు దండం పెడతాం.. మాది మారుమూల గిరిజన తండా మా స్కూలుకు టీచర్లు రావడం లేదు. దీంతో మేము చదువుకు దూరం అవుతున్నాం, మా పాఠశాలకు టీచర్లను పంపండి' అంటూ విద్యార్థులు కలెక్టర్‌ను రెండు చేతులెత్తి వేడుకుంటున్నారు. ఇది ఎక్కడో కాదు సూర్యాపేట జిల్లా తుంగతుర్తి మండల పరిధిలోని జేత్యతండా పరిస్థితి, శుక్రవారం నవతెలంగాణ ప్రతినిధి తండాకు వెళ్లి పరిశీలించగా పాఠశాలలో ఆరుగురు విద్యార్థులున్నా ఉపాధ్యాయుడు హాజరు కాకపోవడంతో విద్యార్థులు ఆడుకుంటున్న పరిస్థితి కనబడింది. ఈ పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయుడు పాఠశాల ప్రారంభం నుండి నేటి వరకు విధులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా హాజరు కావడం లేదు. దీంతో తండాకు చెందిన విద్యార్థుల తల్లిదండ్రులు మండల విద్యాశాఖ అధికారికి ఫిర్యాదు చేసినా లాభం లేదని దీంతో తమ పిల్లలు చదువుకు దూరం కావాల్సి వస్తుందని విద్యార్థుల తల్లిదండ్రులు వాపోతున్నారు. అప్పుడప్పుడు ఎంఈఓ కార్యాలయంలో ఉన్న సిఆర్‌పిని పాఠశాలకు పంపినా అట్టి సిఆర్పి సెలవు పెడితే అంతే సంగతులు గత మూడు రోజుల నుండి సిఆర్పి సెలవులో ఉండగా ప్రత్యామ్నాయంగా మరొక ఉపాధ్యాయుడిని కాంప్లెక్స్ హెడ్మాస్టర్‌గాని ఎంఈఓగాని పంపకపోవడంతో విద్యార్థులు ఒక్కరే హాజరై చదువు సంధ్యలు లేక ఇంటికి వెళుతున్నారు. ఈ విషయాన్ని అధికారులకు విన్నవించినా ఉపాధ్యాయుడునీ నియమించడంలో అధికారులు పూర్తిగా వైఫల్యం చెందారని తండావాసులు ఆరోపిస్తున్నారు. మండలంలో ఇప్పటికే కొన్ని పాఠశాలలో విద్యార్థుల సంఖ్య తక్కువ ఉపాధ్యాయులు ఎక్కువ ఉన్న పాఠశాలల నుండి ఒకరిని తమ పాఠశాలకు డిప్యూటేషన్‌పై పంపి తమ విద్యార్థులకు న్యాయం జరిగే విధంగా చర్యలు తీసుకోవాలని విద్యార్థుల తల్లిదండ్రులు కోరుతున్నారు.

నియోజకవర్గానికి నిధులు కేటాయించకపోవడం దారుణం

నవతెలంగాణ-తుంగతుర్తి

అభివృద్ధికి ఆమడ దూరంలో ఉన్న తుంగతుర్తి నియోజకవర్గానికి తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్లో నిధులు కేటాయించకపోవడం దారుణమని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి మల్లెపాక సాయిబాబా అన్నారు. శుక్రవారం నియోజకవర్గ కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి తన సొంత నియోజకవర్గానికి నిధులు కేటాయించుకుని వెనుకబడిన ఎస్సీ రిజర్వుడు అయిన తుంగతుర్తి నియోజకవర్గానికి నిధులు కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. తుంగతుర్తి నియోజకవర్గానికి 5000 కోట్లు నిధులు కేటాయించి అభివృద్ధి పరచాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు గాజుల మహేందర్, చిరంజీవి, శంకర్, భూతం సాగర్, ఉప్పుల లింగయ్య, పూసపల్లి శ్రీను, కత్తుల నరేష్, పోడేటి సాయికృష్ణ పాల్గొన్నారు.

ఎన్నికల హామీలను అమలు చేయాలి

- సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు

నవతెలంగాణ-తుంగతుర్తి

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు పరచాలని సీపీఐ జిల్లా కార్యదర్శి బెజవాడ వెంకటేశ్వర్లు అన్నారు. శుక్రవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని పద్మశాలి భవన్లో జరిగిన విస్తృత నిర్మాణ కౌన్సిల్ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో ఎంతో మంది వీర యోధులను అందించిన పురిటి గడ్డ తుంగతుర్తి అని అన్నారు. ఈ ప్రభుత్వం గుర్తించి గృహ జ్యోతి పథకం అమలు చేయాలని అర్హులకు రేషన్ కార్డులు అందిస్తేనే ప్రభుత్వ సంక్షేమ పథకాలు లబ్ధి చేకూరగలదని ప్రభుత్వానికి సూచించారు. తక్షణమే కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజీనామా చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు యాదగిరి సిపిఐ జిల్లా సమితి సభ్యులు బూర వెంకటేశ్వర్లు జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ గుగులోతు రాజారం సిపిఐ మండల కన్వీనర్ పాల్వాయి పున్నయ్య గిరిజన సమైక్య నాయకులు ప్రతాప్ సిపిఐ నాయకులు బానోత్ సతీష్, రవీందర్ రోశయ్య, సత్యనారాయణ, దేవేందర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

శాస్త్రీయ దృక్పథంపై అవగాహన ఉండాలి



- సీనియర్ సైంటిస్ట్ వెంకటేశ్వరరావు

నవతెలంగాణ-తుంగతుర్తి

పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులకు పరిశోధనాత్మకతో పాటు శాస్త్రీయ దృక్పథం కలిగి ఉండాలని సీనియర్ శాస్త్రవేత్తలు వెంకటేశ్వరరావు, చంద్రశేఖర్‌లు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ కెమికల్ టెక్నాలజీ హైదరాబాద్ సైంటిస్టులచే జిజ్ఞాస కార్యక్రమం నిర్వహించి విద్యార్థులకు ఉపాధ్యాయులకు అవగాహన కల్పించారు. ప్రాథమిక సైన్స్‌పై అవగాహన లేకపోవడం వల్ల చాలామంది విద్యార్థులు మెడికల్ ఇంజనీరింగ్‌కు అర్హత సాధించలేకపోతున్నారన్నారు. సైంటిఫిక్ సోషల్ రెస్పాన్సిబిలిటీ మరింత విస్తృతం చేసేందుకు జాతీయస్థాయిలో జిజ్ఞాస కార్యక్రమంలో పాఠశాల విద్యార్థులకు ఉపాధ్యాయులతో పరిశోధనాత్మకతో పాటు శాస్త్రీయ దృక్పథం వైపుకు మళ్లించేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సైంటిస్టులు సుమణా చక్రవర్తి 15మంది పరిశోధన స్కాలర్స్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్‌కుమార్, మండల విద్యాశాఖ అధికారి బోయిని లింగయ్య, బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు కవిత, ఉపాధ్యాయులు జి భాస్కర్, సహదేవ్, కొండగడుపుల యాకయ్య, కృష్ణ వేణి, రాజన్న, రాజు, నవీన్, ప్రసాద్, సునీత, ఇంతియాజ్, శ్రీనివాస్, రవికుమార్, విగ్నేశ్వరి, పుష్పలత, రమాదేవి, లావణ్యతో పాటు వివిధ పాఠశాలల విద్యార్థులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-నూతనకల్

ఇటీవల మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బత్తుల రాములమ్మ అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం సీపీఐ(ఎం) గ్రామ కమిటీ 50 కిలోల బియ్యం, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు బాణాల సుదర్శన్ రెడ్డి సతీమణి బాణాల సావిత్రమ్మ జ్ఞాపకార్థం 50 కేజీల బియ్యం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ 50 కేజీల బియ్యాన్ని మృతురాలి కుటుంబ సభ్యులకు అందజేశారు.

నవతెలంగాణ
యాదాద్రి భువనగిరి
శనివారం | జులై 27, 2024 | www.navatelangana.com
3

ఆర్థికసాయం అందజేత

నవతెలంగాణ-చౌటుప్పల్

రాజీవ్ స్మారక ఫౌండేషన్ ట్రస్టు ఆధ్వర్యంలో ట్రస్టు చైర్మెన్ డాక్టర్ రావుల మాధవరెడ్డి సహకారంతో శుక్రవారం చౌటుప్పల్ మున్సిపాలిటీ పరిధిలోని లింగారెడ్డిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ సీనియర్ కార్యకర్త బోదుల వెంకయ్య ఇటీవల మరణించాడు. దీంతో బోదుల వెంకయ్య భార్య



బోదుల రాజమ్మకు 15వేల రూపాయల ఆర్థిక సాయాన్ని ట్రస్టు కార్యదర్శి ఎమ్ఎ. ఖయ్యూమ్, నల్ల నర్సింహా అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ కోరగోని లింగస్వామి, ఆ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు సుర్కంటి వెంకట్‌రెడ్డి, ఊదరి యాదయ్య భగవంతరెడ్డి పాల్గొన్నారు.

రామన్నపేట ప్రెస్‌క్లబ్ అధ్యక్షులుగా బూరుగు వెంకటేశ్

నవతెలంగాణ-రామన్నపేట



ప్రెస్‌క్లబ్ మండల నూతన కార్యవర్గాన్ని మండలకేంద్రంలోని జేపీగార్డెన్‌లో శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సీనియర్ జర్నలిస్టులు రమేష్, కణతాల శశిధర్‌రెడ్డి ఎన్నికల అధికారులుగా వ్యవహరించారు. ప్రెస్‌క్లబ్ నూతన కమిటీ అధ్యక్షుడిగా బురుగు వెంకటేష్, ప్రధాన కార్యదర్శిగా శివరాత్రి రమేశ్, ఉపాధ్యక్షులుగా ఎండి గౌస్, కుకుడాల మహేందర్‌రెడ్డి, కోశాధికారిగా ఎండి తక్కియోద్దీన్, సహాయకార్యదర్శులుగా జినుకల శ్రీనివాస్, ముత్యాల రమేశ్, కార్యవర్గ సభ్యులుగా మీర్జా అర్షద్ బేగ్, మద్దెగల్ల నర్సింహ్మా, మాంద్ర సత్యానారాయణ, బత్తుల గణేశ్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన కమిటీ సభ్యులను పలువురు శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండి ఇబ్రహీం, ఏటెల్లి శ్రీనివాస్, అప్పం చెన్నకేశ్వర్, కొండ మల్లేశ్, లవణంచంద్రశేఖర్, తెలుసురి మల్లేశ్, లవణంఉపేందర్ పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధికి బడ్జెట్ కేటాయించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు- దాసరి పాండు

నవతెలంగాణ-బొమ్మలరామారం

రాష్ట్ర ప్రభుత్వం గ్రామాల్లో స్థానిక సమస్యల అభివృద్ధికై పరిష్కారం కోసం బడ్జెట్ కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా సభ్యులు దాసరి పాండు డిమాండ్ చేశారు. శుక్రవారం



పోరుబాట భాగంగా సిపిఎం పార్టీ మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ కార్యాలయం ముందు స్థానిక సమస్యలు పరిష్కరించాలని ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. గ్రామాలలో బడ్జెట్ లేదన్న సాకుతో డ్రయినేజీలు, కాలువలు, విద్యుత్‌స్తంభాలు లాంటి సమస్యలు పెండింగ్‌లో ఉన్నాయని తెలిపారు. వర్షాలు పడుతున్న సమయంలో గ్రామాల్లో నీరు నిలిచి గుంతల మయమైందని, దీంతో ఈగలు, దోమలు వృద్ధి చెంది ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని తెలిపారు. ధరణి సమస్యతో ప్రజలు అనేక దరఖాస్తులు పెట్టుకున్నా పరిష్కారానికి నోచుకోలేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ మండల కార్యదర్శి ర్యాకలశ్రీశైలం, నాయకులు యాదగిరి, ముక్కర్ల పున్నమ్మ, ఎల్లయ్య,యాదగిరి, నర్సమ్మ అక్కమ్మనరసింహ ,రాజు ,నరేష్,రమేష్, గణేష్ పాల్గొన్నారు.

తల్లిదండ్రులు పడుతున్న కష్టాన్ని గుర్తుంచుకోవాలి

- ఎస్సై రాఘవేందర్‌గౌడ్

నవతెలంగాణ-బొమ్మలరామారం



తల్లిదండ్రులు తమ పిల్లలను చదివించడానికి పడుతున్న కష్టాన్ని మనస్సులో పెట్టుకొని విద్యార్థులు చదువుపై శ్రద్ధ వహించాలని బొమ్మల రామారం ఎస్సై రాఘవేందర్‌గౌడ్ అన్నారు. శుక్రవారం మండలంలోని జలాల్‌పూర్, ప్యారారం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సైబర్‌నేరాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ విద్యార్థి దశ చాలా కీలకమన్నారు. కష్టపడే తత్వంతో ఇష్టపడి చదువుకోవలన్నారు. విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాలు, షీ టీమ్ నిర్వహిస్తున్న విధులు, షీ టీమ్ ద్వారా ఎలా రక్షణ పొందొచ్చు అనే అంశాల పై అవగాహన కల్పించారు. ర్యాగింగ్, ఇవిటీజింగ్, పోక్సో, షీ టీమ్స్, యాంటీ హ్యూమెన్ ట్రాఫికింగ్ సైబర్‌నేరాలు, నూతన చట్టాలపై వివరించారు. అపరిచిత వ్యక్తుల యొక్క ఫోన్‌కాల్స్, మాటలు నమ్మవద్దని, సోషల్‌మీడియాకు ఎంత దూరం ఉంటే భవిష్యత్ అంత మంచిగా ఉంటుందన్నారు. మహిళల భద్రతకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ నాగభూషణ్‌చారి, హెడ్‌కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుల్ రాజు, సురేందర్‌రెడ్డి, సిబ్బంది పాల్గొన్నారు.

బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం

నవతెలంగాణ-భువనగిరి అర్బన్

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి తీవ్ర అన్యాయం జరిగిందని ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు చింతల శివ అన్నారు. శుక్రవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తా వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. అనంతరం ఆయన



మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.3 శాతం కేటాయించారని విమర్శించారు. గతబడ్జెట్‌లో విద్యారంగానికి రూ 21,389 కోట్లు, ప్రస్తుతం 21,292 కోట్లు కేటాయించారని తెలిపారు. బడ్జెట్‌తో ప్రభుత్వ విద్య ఏమాత్రం అభివృద్ధి కాదన్నారు. డ్జెట్‌ను సవరించి విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించి విద్యారంగాన్ని అభివృద్ధి చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి ఈర్ల రాహుల్, ఎస్ఎఫ్ఐ పట్టణ కమిటీ సభ్యులు ఈర్ల కార్తీక్, ఎండి నేహాల్, భవాని శంకర్ సతీష్ మహేష్ గౌతిక్ పాల్గొన్నారు.

ప్రజల కష్టాలు పట్టించుకునే నాథుడే కరువు

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

సర్పంచుల పదవీకాలం ముగియడంతో ప్రభుత్వం గ్రామాలలో నియమించిన ప్రత్యేకాధికారులపాలనలో ప్రజా సమస్యలను, ప్రజలగోడును వినే నాథుడే కరువయ్యారని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి వేముల భిక్షం అన్నారు. ఆ పార్టీ



పోరుబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండలంలోని కూరెళ్ల గ్రామంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ గ్రామ పంచాయతీ కార్యదర్శి పెండెం విగ్నేశ్వర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలవ్యాప్తంగా డ్రయినేజీ ,వీధిలైట్లు, దోమలనివారణ, మంచినీటి సమస్యలు ఎక్కువగా ఉన్నాయన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్ర మంలో పార్టీ గ్రామ కార్యదర్శి తూమ్మలగూడెంయాదయ్య, నాయకులు భాషబోయిన రాములు,మద్రిపల్లిమల్లయ్య, మరుపాకసత్తయ్య,బండబీరయ్య,గుండా రాజు,భాషా, బోయ ఐలయ్య పాల్గొన్నారు.

చిన్నకొండూరులో సీపీఐ(ఎం) పోరుబాట

నవతెలంగాణ-చౌటుప్పల్‌రూరల్

ఎండలంలోని చిన్న కొండూరు గ్రామ శాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి మాట్లాడారు. గ్రామంలో గతంలో సీసీ రోడ్లు అసంపూర్తిగా ఉన్న వాటిని పూర్తి చేయాలని, అంగన్వాడీ భవనం నిర్మాణం చేసి ఎన్నో సంవత్సరాలైనా కూడా ప్రారంభానికి నోచుకోలేక



ఉన్న పరిస్థితి ఉందన్నారు. ఎస్సీ కమ్యూనిటీ హాలు కూడా పూర్తి చేయాలని కోరారు. ఓపెన్ మోరీలు, నాలాలు, అండర్ డ్రయినేజీ అస్తవ్యస్తంగా ఉందన్నారు. దోమల నివారణకు ఫాగింగ్ చేపట్టాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ శాఖ కార్యదర్శి ఆదిమూలం నందీశ్వర్,డీవైఎఫ్ఐ మండల కమిటీ నాయకులు చెరుకు రమేష్‌గౌడ్,ఎలకరాజు యాదగిరి, మాజీ ఎంపీటీసీ ఘర్షి లింగస్వామి, సీఐటీయూ నాయకులు చీమ కండ్ల శ్రీరాములు ఘర్షి నరసింహ తిగుళ్ల రమేష్ గడ గొట్టి జంగయ్య మాంద్ర కోటయ్య ఘర్షి శ్రీకాంత్, బక్క యాదయ్య, ఎస్.కె ఇబ్రహీం, ఎస్కే రజియా, ఎలక రాజు బాలకృష్ణ అవనగంటి యాదయ్య నెల్లి సాయిలు ఎలకరాజు నరసింహ చీమకండ్ల రామచంద్రం ఘర్షి బుచ్చయ్య కొండ శ్రీశైలం ఎస్ కే రెహమాన్ తదితరులు పాల్గొన్నారు.

పొంచి ఉన్న ప్రమాదం

నవతెలంగాణ-బొమ్మలరామారం



ఎండల తీవ్రతతో పాటు ఆకాశం మబ్బులు పట్టి జల్లులు కురవడంతో బొమ్మలరామారం మండలంలోని మర్యాల గ్రామం నుండి చీకటిమామిడి ప్రధాన రహదారి పక్కనే ఉన్న నాగిరెడ్డి కిష్టారెడ్డి పొలంపక్కన చెట్లు ఆహ్లాదాన్ని కనబరుస్తున్నాయి. మరోవైపు చెట్టుకొమ్మలు ప్రమాదకరంగా మారాయి. ఎప్పుడు ప్రమాదం చోటు చేసుకుంటుందోనని రోడ్డుకు ఇరువైపులా ఉన్న వృక్షాలను చూసి నిత్యం ఈ మార్గం వెంట వెళ్లే వాహనదారులు భయాందోళన వ్యక్తం చేస్తున్నారు. చెట్లు మీద పడే ప్రమాదం ఉందని, చెట్లను తొలగించాలని ప్రజలు కోరుతున్నారు.

ఆరోగ్య తెలంగాణ కోసం పనిచేయాలి

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్



పిల్లల బంగారు భవిష్యత్ కోసం, ఆరోగ్య తెలంగాణ కోసం పనిచేయాలని తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ఆయన ఆధ్వర్యంలో వి.ఆనంద్, ఎం భారతి, ఆర్.శారద, బి.జ్యోతి నలుగురు సభ్యుల బృందం జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో అన్ని శాఖల అధికారులతో సమావేశమై ఆహార భద్రతా హక్కు చట్టం ద్వారా అమలవుతున్న కార్యక్రమాలపై సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మెన్ మాట్లాడుతూ సంక్షేమ కార్యక్రమాల పట్ల జిల్లా యంత్రాంగం మంచి అవగాహనతో ఉందన్నారు. నోడల్ అధికారులు తరచూ పాఠశాలలు, హాస్టల్స్, హాస్పిటల్స్ తనిఖీలు నిర్వహించాలని, ఆరోగ్య భద్రతా హక్కు క్రింద ప్రభుత్వం అందచేస్తున్న సంక్షేమ కార్యక్రమాలు పకడ్బందీగా అందరికీ అందేలా చర్యలు ఉండాలని అన్నారు. రేషన్ షాపులలో తప్పనిసరిగా ఫిర్యాదుల బాక్సు, అధికారుల ఫోన్ నెంబర్లు బోర్డుల ద్వారా ప్రదర్శించేలా చూడాలని, బియ్యం, సరుకులు దెబ్బతినకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు. కలెక్టర్ హనుమంతు కే జెండగే మాట్లాడుతూ రాష్ట్ర ఫుడ్ కమిషన్ మన జిల్లాలో అంగన్వాడీ, పాఠశాలలు, వైద్య కేంద్రాలను సందర్శించి వాటి నిర్వహణను, సంక్షేమ కార్యక్రమాల అమలును పరిశీలించడం జరిగిందన్నారు. తల్లిదండ్రులు నమ్మకంతో వారి పిల్లలను వసతి గృహాల్లో ఉంచుతారు కాబట్టి వారికి కనీస సౌకర్యాలు కల్పించడం మన విధి అని, అందుకోసం అని చర్యలు చేపట్టడం జరిగిందని, మండల స్పెషల్ ఆఫీసర్లు, నోడల్ అధికారులు తరచూ సంక్షేమ హాస్టళ్లను, అంగన్వాడీలను సందర్శిస్తున్నారని తెలిపారు. మాతా శిశు సంక్షేమం పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఆరోగ్యవంతంగా పిల్లలు పెరగడంలో కృషి చేయడం జరుగుతుందన్నారు. వర్షాకాలం వలన డయేరియా, టైఫాయిడ్, ఆహారం వలన వచ్చే వ్యాధుల పట్ల క్షేత్ర సాయి సిబ్బందితో జాగ్రత్తలు తీసుకుంటున్నామన్నారు. రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు ఆర్ శారద, వి ఆనంద్ మాట్లాడుతూ 2013 లో ఆహార భద్రతా హక్కు చట్టం వచ్చిందని, ఆహార ఉత్పత్తిలో మన తెలంగాణ నెంబర్‌వన్‌గా వుందని, అన్నార్తులకు, లబ్దిదారులకు ఖచ్చితంగా ఆహార భద్రత కల్పించాల్సి ఉందన్నారు. ప్రతి నెలా జిల్లా ఫుడ్ సేఫ్టీ అధికారి 3, 4 వసతి గృహాలను, పాఠశాలలను తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. పిల్లలకు సమస్యలు వస్తే ఫిర్యాదులు చేసే విధంగా ప్రతి హాస్టల్ అధికారి పేరు, ఫోన్ నెంబర్లతో బోర్డు ఏర్పాటు చేయాలని తెలిపారు. మహిళా సమాఖ్యలకు ఈ చట్టంపై అవగాహన కలిగించాలని, అందుకోసం శిక్షణ తరగతులు ఏర్పాటు చేయాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా స్థానిక సంస్థల అదినేత కలెక్టర్ కే.గంగాధర్, జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ అడిషనల్ డీఆర్డీఓ సురేశ్, అన్ని సంక్షేమ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- కలెక్టర్ హనుమంత్ కే.జెండగే

నవతెలంగాణ-ఆత్మకూరుఎం



వర్షాకాలం సమయంలో వచ్చే సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి, సీజనల్ వ్యాధులు నివారణకు వైద్య బృందం తగు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హనుమంత్ కే జెండగే అన్నారు. శుక్రవారం మండలకేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యకేంద్రాన్ని ఆకస్మికంగా ఆయన సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలకు అవగాహన కల్పించాలి, ఆరోగ్య సమస్యలపై ఆరోగ్య కేంద్రానికి వచ్చే ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని వైద్యం సిబ్బందికి సూచించారు. అనంతరం మండలంలోని కాప్రాయపల్లి గ్రామంలోని నర్సరీని, గ్రామంలోని వీధులు తిరిగి ఆయన పరిశీలించారు. మండలవ్యాప్తంగా మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకోవాలని ఉపాధి హామీ అధికారులకు ఆదేశించారు ఈ కార్యక్రమంలో తహసీల్దార్ రవికుమార్,ఎంపీడీవో నిరంజన్ వలీ, డాక్టర్ సంధ్య,డీపీటీ, తహసీల్దార్ సఫియోద్దీన్ ఏపీవో రమేశ్, సూపర్‌వైజరు సాంబులమ్మ, యాదిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలి

- మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు

నవతెలంగాణ-చౌటుప్పల్



ప్రతి ఒక్కరూ బాధ్యతగా మొక్కలు నాటాలని చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెన్‌రెడ్డి రాజు తెలిపారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలో వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ ఆవరణలో ఆయన మొక్క నాటి నీరుపోశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎస్.వెంకటేశ్వర్ నాయక్, మున్సిపల్ వైస్‌చైర్మెన్ బత్తుల శ్రీశైలం, డీఈ రాములు, బస్ డిపో మేనేజర్ శ్రీనాథ్, కౌన్సిలర్ కోరగోని లింగస్వామి, నాయకులు దండ అరుణ్‌కుమార్, బొబ్బిళ్ల మురళి, కామిశెట్టి భాస్కర్, ట్రినిటీ స్కూల్ డైరెక్టర్ కేవీటీ.కృష్ణారావు, ప్రిన్సిపాల్ ఉజ్జిని మంజుల, అధికారులు, వార్డు ఆఫీసర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో సబ్‌కోర్టును ఏర్పాటుచేయాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

జీఓ 50ని రద్దుచేసి చౌటుప్పల్‌లో సబ్‌కోర్టు ఏర్పాటు చేయాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా డిమాండ్‌చేశారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో గోపగోని లక్ష్మణ్ అధ్యక్షతన ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శివర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60శాతం కేసులున్న చౌటుప్పల్‌లో సబ్ కోర్టు ఏర్పాటుచేయకుండా అధికారులు తప్పుడు సమాచారంతో జీఓ 50 తీసుకువచ్చి సబ్‌కోర్టును రామన్నపేటకు కేటాయించడం చాలా ఇబ్బందికర విషయమన్నారు. చౌటుప్పల్‌లో సబ్‌కోర్టును ఏర్పాటుచేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల ధర్మయ్య పాల్గొన్నారు.

పంచాయతీ సెక్రెటరీ మహేందర్‌కు ఘనసన్మానం



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ఆలేరు మండలం మందనపల్లి గ్రామంలో, గ్రామ ఇన్‌చార్జి అధికారిని, మండల వ్యవసాయ అధికారిని దీప్తి, ఏఇవో శాలిని ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ సెక్రెటరీ మహేందర్‌ను శాలువాతో ఘనంగా సన్మానించారు. యాదాద్రి భువనగిరి జిల్లా లోనే,పల్లెప్రగతిలో ఉత్తమ గ్రామ పంచాయతీగా నిలిపిన మహేందర్‌ను అభినందించారు. బదిలీపై గ్రామానికి నూతనంగా వచ్చిన పంచాయతీ కార్యదర్శి ఎం.ఇందిరను ఆహ్వానిస్తూ గ్రామాభివృద్ధిలో గ్రామ ప్రజల యువకుల సహకారంతో ముందుకు నడిపించాలని కోరుకుంటూ శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో కడకంచి రాజు,అన్నంపెద్ద సిద్దులు, ఆలేరు మండల యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఉట్కూరి సురేష్, ఐల రాము, బండశ్రీను, కర్రె శ్రీకాంత్, ఎర్రం ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

దూదివెంకటాపురం గ్రామాన్ని ఆకస్మికంగా సందర్శించిన జెడ్పీ సీఈఓ

నవతెలంగాణ-రాజపేట



మండలంలోని దూదివెంకటాపురం గ్రామాన్ని జెడ్పీ సీఈవో శోభారాణి, డీపీఓ సునంద, ఎంపీడీవో నాగవేణిలు సందర్శించారు. త్వరలో కేంద్ర బృందం గ్రామాన్ని సందర్శించ ఉన్నందున గ్రామాన్ని సందర్శించినట్టు అధికారులు చెప్పారు. జీపీలో రికార్డులను పరిశీలించారు. గ్రామాల్లో పారిశుధ్యంపై సూచనలు చేశారు. రోడ్ల పక్కన మొక్కలు నాటారు. రాజాపేట జెడ్పీ హైస్కూల్‌లో వంటగదిని మధ్యాహ్న భోజనం, డ్రైడే గురించి పిల్లలకు తెలిపారు. టెన్త్ విద్యార్థులకు విద్యాబోధన ఇతర వివరాలు అడిగారు. ఎంపీడీవో కార్యాలయంలో రికార్డులను పరిశీలించారు. ప్రజాపాలన దరఖాస్తుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. సూపరింటెండెంట్ ఇన్నారెడ్డి, ఎంపీఓ కిషన్, దూది వెంకటాపురం ప్రధానోపాధ్యాయురాలు సుంచు విజయలక్ష్మి రాజపేట బాలుర ఉన్నత పాఠశాల ఇన్‌చార్జి హెచ్ఎం ఇప్ప సంజీవులు పాల్గొన్నారు.

యాదాద్రీశున్ని దర్శించుకున్న మహబూబాబాద్ ఎమ్మెల్యే



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట లక్ష్మీనారసింహస్వామిని మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళినాయక్ శుక్రవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనం చేయగా దేవస్థానం ఈవో భాస్కర్‌రావు స్వామివారి ప్రసాదం,జ్ఞాపికను అందజేశారు.

బీసీలకు నిరాశ మిగిల్చిన రాష్ట్ర బడ్జెట్

నవతెలంగాణ-రాజపేట

రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొత్తం బడ్జెట్‌లో బీసీలకు నిరాశనే మిగిలిందని ప్రజాపార్టీ రాష్ట్ర కార్యదర్శి పెంట రమేశ్ అన్నారు. శుక్రవారం రాజపేటలో ఆయన మీడియాతో మాట్లాడారు. మొత్తం రాష్ట్ర బడ్జెట్ 2,91,159 కోట్లు కేటాయించారు. కానీ రాష్ట్రంలో 55 శాతం జనాభా ఉన్న బీసీలకు కేవలం రూ.9200 కోట్లు కేటాయించడం బీసీల దురదృష్టకరమన్నారు. రాష్ట్ర మంత్రివర్గంలో,కార్పొరేషన్ పదవులలో బీసీలకు జనాభా దామాషా ప్రకారం పదవులు ఇవ్వలేదన్నారు. ఎన్నికల సమయంలో బీసీల ఓట్లతోనే కాంగ్రెస్ పార్టీ రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిందన్నారు. అధికారంలోకి రాగానే కాంగ్రెస్ పార్టీకి బీసీలు గుర్తుకు రావడం లేదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి బీసీలపై కపట ప్రేమ ఉందన్నారు. 8నెలలు గడుస్తున్నా కామారెడ్డి డిక్లరేషన్ హామీని మరిచిపోయారన్నారు. జనగణనలో బీసీ కులగణన చేయడంలో విఫలమైందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామన్నారు. నేటికీ ఆచరణ పెట్టడం లేదన్నారు. రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్‌కు బీసీలు తగిన బుద్ధి చెప్తారని హెచ్చరించారు.

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రవేశపెట్టిన బడెట్‌లో బీసీలకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనార్టీ అగ్రవర్ణ పేద విద్యార్థులకు నిధులు



కేటాయించకపోవడం దుర్మార్గమన్నారు. శుక్రవారం బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్, గుండెబోయిన శంకర్ ఆధ్వర్యంలో ప్రిన్స్‌చౌరస్తాలో ధర్నా నిర్వహించారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాల దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ టౌన్ ప్రెసిడెంట్ కిరణ్‌కుమార్, బట్టు రామచంద్రయ్య, మండల ప్రెసిడెంట్ జంగం పాండు, కౌన్సిలర్ భగత్, సిరిపంగ సుభాష్ ,తుమ్మేటి మహేష్, సామాజికవేత బట్టురామచంద్రయ్య, కౌన్సిలర్ భగత్, తిరుపంగసుభాష్, తుమ్మేటి మహేష్, గుండెబోయినశంకర్, నాకోటి నాగేష్, చిన్న రమాదేవి, ఉషారాణి, భాస్కర్, వినయ్, సుమన్ పాల్గొన్నారు.

తల్లికి తలకొరివి పెట్టిన కూతురు

నవతెలంగాణ-రాజాపేట

రాజపేట మండలకేంద్రానికి చెందిన కోయ యాదమ్మ మృతిచెందగా చిన్న కూతురు కోయ అలివేల ముందు నడిచి తలకొరివి పెట్టింది. శుక్రవారం ఉదయం కోయ యాదమ్మ మరణించగా తన భర్త యాదగిరి గతంలో మృతి చెందగా ఆరుగురు కుమార్తెలు ఉన్నారు. ఆమెకు ఐదుగురి వివాహం చేయగా చినకూతురు అలివేల తలకొరివి పెట్టింది. ఈ సంఘటన చూసిన ప్రతిఒక్కరూ చలించి కంటనీరు పెట్టుకున్నారు. పేద కుటుంబానికి చెందిన వారిని ఆదుకోవాలని కోరారు. అంతిమయాత్రలో బంధువులు, కులస్తులు గ్రామస్తులు పాల్గొన్నారు.

బీజేపీ మండల విస్తృతస్థాయి సమావేశం

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండల అధ్యక్షుడు చిర్క సురేష్‌రెడ్డి ఆధ్వర్యంలో జిల్లాకేంద్రంలో మండల విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. ఆ పార్టీ జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్ మాట్లాడారు. కార్గిల్ యుద్ధసమయంలో వీరమరణం పొందిన అమరవీరుల జవాన్లకు నివాళులర్పించి వారికోసం రెండు నిమిషాలుమౌనం పాటించారు. స్థానిక సంస్థల ఎన్నికలలో పార్టీ గెలుపు కోసం కార్యకర్తలు పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల ఇన్‌చార్జి శ్యాంసుందర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శులు నాగు వినోద్ కుమార్, మాటూరు అనిల్ గౌడ్ బీజేవైఎం మండల అధ్యక్షుడు దూసరి శ్రీకాంత్ గౌడ్ నాయకులు బుగ్గ దేవేందర్ క్యాసాని శ్రీనివాస్ వడ్డే పోయిన వెంకటేశం మట్ట ఆంజనేయులు కొత్తపెల్లి శేఖర్ బూరుగు మణికంఠ సాధినేని ఉపేందర్ మండల ఉపాధ్యక్షులు బబ్బురి సురేష్ గౌడ్ కంటం కిషోర్ వెంకటేష్ ఎనబోయిన మహేష్ గునుగుంట్ల నగేష్ పడమటి మాణిక్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నాణ్యమైన వైద్యం అందించాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

వైద్యానికే ప్రజలు తమ సంపాదనంతా ఖర్చు చేస్తున్నారని, ప్రభుత్వం ప్రజలకు నాణ్యమైన ఉచిత వైద్యం అందివ్వాలని ప్రగతిశీల యువజన సంఘం పోచంపల్లి పట్టణ కార్యదర్శి పగడాల శివ కోరారు. శుక్రవారం పోచంపల్లిలోని ప్రభుత్వ హాస్పిటల్ సదుపాయాలపై పీవైఎల్ ఆధ్వర్యంలో సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ ప్రభుత్వ హాస్పిటల్స్ పరిస్థితి రోజురోజుకూ దారుణంగా తయారైందన్నారు. ఆస్పత్రిలో 24గంటలు డాక్టర్లు లేక ఎమర్జెన్సీ కేసులు వస్తే హైదరాబాద్‌కు పంపుతున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో పి.నర్సింహ, కె.సత్తయ్య, యాదయ్య, బాలు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

కార్గిల్ విజయ్ దివాస్

నవతెలంగాణ-భువనగిరిఅర్బన్



భువనగిరిలో...

కార్గిల్ యుద్ధంలో దేశం కోసం తమ ప్రాణాలు త్యాగం చేసిన భారత సైనికులకు కాంగ్రెస్ సేవాదళ్ ఆధ్వర్యంలో శుక్రవారం భువనగిరి పట్టణ కేంద్రంలోని జగ్జీవన్‌రామ్ చౌరస్తా వద్ద నివాళులర్పించి వారు త్యాగాలను స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పురపాలక సంఘం చైర్మెన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, సేవాదళ్ రాష్ట్ర కార్యదర్శి పిట్టల బాలరాజు, జిల్లా అధ్యక్షులు సోమ రవీందర్ రెడ్డి, కౌన్సిలర్లు ఈరాపాక నరసింహ, పడిగేల రేణుక ప్రదీప్, కైరం కొండ వెంకటేష్, వడిచెర్ల కృష్ణ యాదవ్, నాయకులు దేవరకొండ నరసింహ చారి, ఉపేందర్, గ్యాస్ చిన్న పాల్గొన్నారు.



ఆలేరులో..

ఆలేరుటౌన్: ఆలేరు మండల కేంద్రంలో శుక్రవారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో,ఎన్‌సీసీ ఆధ్వర్యంలో కార్గిల్ విజయ్ దివస్ 'రజత్ జయంతి' కార్యక్రమం నిర్వహించారు. ఎన్ సీసీ కాడెట్లకు వ్యాసరచన, చిత్రలేఖన పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు డి. మంజుల మాట్లాడుతూ, భరతమాత తలపై మెరిసే మంచు కిరీటం లాంటి కాశ్మీర్ కోసం కయ్యానికి కాలు దువ్విన పాకిస్తాన్‌ను ఓడించి, భారతమాత సిగలో ఎర్రని గులాబీలై వికసించిన అమర జవానులకు నివాళులర్పించే రోజన్నారు. ప్రతి విద్యార్థి జవానుల త్యాగాలను తలచుకొని స్ఫూర్తి పొంది దేశభక్తి అలవర్చుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్‌సీసీ అధికారి దూడల వెంకటేష్, సీనియర్ ఉపాధ్యాయులు యోగేశ్వర్‌రావు, డా. పోరెడ్డిరంగయ్య, పూలనాగయ్య, రావుల సత్యనారాయణరెడ్డి, జె.సైదులు, పరమేశ్, నరేంద్రస్వామి, శంకర్‌రెడ్డి, ఆర్.సైదులు, పూలనాగయ్య మేఘరాజు, హేమలత, జ్ఞానప్రసూన, రాధిక, రోహిణి, సుజారాణి, స్వర్ణలత పాల్గొన్నారు.

ప్రాథమిక హాస్పిటల్‌లో పండ్లు పంపిణీ



నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట ప్రాథమికఆరోగ్య కేంద్రంలో శుక్రవారం టీడీపీ ఆధ్వర్యంలో విజయ దివస్ కార్గిల్ యుద్ధంలో అమరులైన సైనికులకు జోహార్ అర్పించి, రోగులకు అరటి పండ్లు పంపిణీ చేశారు.వారిని స్మరిస్తూ గుర్తించి జైహింద్ అనే నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో సామాజిక కార్యకర్త రాజేందర్‌సింగ్,టీడీపీ మండలఅధ్యక్షులు మచ్చ నరసింహగౌడ్, టౌన్ అధ్యక్షులు చిత్తర్ల శ్రీనివాస్‌గౌడ్, సీనియర్ కార్యకర్త సజ్జ శేషగిరిరావు, వల్లాల నర్సింహాయాదవ్ పాల్గొన్నారు.

తడి, పొడి చెత్తపై ప్రజలకు అవగాహన



నవతెలంగాణ-తిరుమలగిరి

సీడీఎంఏ మరియు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు తిరుమలగిరి మున్సిపాలిటీ చైర్మెన్ శాగంటి అనసూయ రాములు కమిషనర్ రామ దుర్గారెడ్డి ఆధ్వర్యంలో శుక్రవారం ఫ్రైడే డ్రైడే కార్యక్రమం నిర్వహించారు. దీనిలో భాగంగా అధికారులు వివిధ వీధుల్లో సందర్శించి ప్రజలకు తడి, పొడి చెత్తపై అవగాహన కల్పించారు. పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అనంతరం పర్యావరణ కాలుష్యాన్ని దృష్టిలో పెట్టుకొని తిరుమలగిరి పరిధిలో ఉన్నటువంటి జడ్పీహెచ్‌ఎస్ మరియు ప్రైమరీ స్కూళ్లలో చెత్తపై అవగాహన కల్పించి వారికి చెత్త బుట్టలు అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మునిసిపల్ ఎన్విరాన్మెంట్ ఇంజనీర్, సానిటరీ ఇన్స్పెక్టర్, వార్డ్ ఆఫీసర్స్, బిల్ కలెక్టర్లు, ఆర్పీలు మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రానికి నిధుల కేటాయింపులో అధిక ప్రాధాన్యత కల్పించాలి

- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

నవతెలంగాణ-ఆలేరుటౌన్



తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర ప్రభుత్వం నుండి వచ్చే నిధుల కేటాయింపులో అధిక ప్రాధాన్యత కల్పించాలని సీపీఐఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ డిమాండ్ చేశారు. ఆలేరు మండలం శర్బనాపురం గ్రామంలో శుక్రవారం పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ ఎంపీపీ సూదగాని ఎట్టయ్య 16వ వర్ధంతి కార్యక్రమానికి హాజరయ్యారు.ఎట్టయ్య స్తూపం వద్ద చిత్రపటానికి పూలమాలలేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎట్టన్న జీవితాంతం వ్యవసాయ కూలీల కూలీ రేట్ల పెంపు కోసం, జీతగాళ్ల హక్కుల కోసం పని చేశారన్నారు.భూమిలేని పేదలకు కలుగీతా కార్మికుల హక్కుల సాధన కొరకు, సమాజంలో కొనసాగుతున్న కులవివక్ష వ్యతిరేకంగా, మహిళల సమానత్వం కోసం, వారి హక్కుల కోసం కృషి చేశారని కొనియాడారు. అసంఘటిత కార్మికుల కనీస వేతనాల కోసం నిరంతరం ఉద్యమాలు నడిపిన పోరాటయోధుడని చెప్పారు. భువనగిరి డివిజన్ వ్యవసాయ కార్మిక సంఘం కార్యదర్శిగా, సీపీఐ(ఎం) ఉమ్మడి డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యునిగా, ఆలేరు డివిజన్ కార్యదర్శిగా, ఉమ్మడి నల్లగొండ జిల్లా జిల్లా కమిటీ సభ్యునిగా, గీత కార్మిక సంఘం నాయకులుగా ఎట్టన్న పనిచేశారని గుర్తు చేశారు. కేంద్ర ప్రభుత్వం ఇటీవల ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తెలంగాణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వకుండా వివక్ష చూపడం ప్రజానీకం గమనించాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు చేసినప్పటికీ ఆచరణలో పెట్టి ప్రజలకు మేలు జరిగేలా చూడాలని సూచించారు. సాగునీటి ప్రాజెక్టుల విషయంలో తెలంగాణ ప్రభుత్వం పెద్ద ప్రోజెక్టులకు పీఠ వేసింది తప్ప, చిన్న ప్రాజెక్టులను విస్మరించిందని పునరాలోచించాలని అన్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో ఆలేరు ప్రాంతానికి సాగునీరందించే గంధమల్ల రిజర్వాయర్ గురించి ప్రస్తావన లేకపోవడం బాధాకరమన్నారు. ఇప్పటికైనా స్థానిక శాసనసభ్యులు స్పందించి, ఆలేరు నియోజకవర్గానికి సాగునీరందించే గంధమల్ల రిజర్వాయర్‌పై ప్రభుత్వాన్ని ఒప్పించి ప్రాజెక్ట్ నిర్మించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి దూపటి వెంకటేశ్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు సూదగాని సత్యరాజయ్య, బుగ్గ నవీన్, శాఖ కార్యదర్శి కారె రాజు, మాజీ సర్పంచులు సైదాపురం నర్సయ్య, సూదగాని నర్సమ్మ, సీత శ్రీహరి, నాయకులు సిరిగిరి స్వామి, బుగ్గ ఎర్రయ్య, పాల సెంటర్ చైర్మెన్ సూదగాని పర్శరాములు, మల్లేష్, బుగ్గ ప్రవీణ్, రామచర్ల సిద్ధులు, సైదాపురం ప్రశాంత్, సిరిగిరి సారయ్య, గడ్డమీది రామచందర్, బుగ్గయాదగిరి, నర్సయ్య, సైదాపురం మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.



30న సీపీఐ(ఎం) జిల్లా విస్తృతస్థాయి సమావేశం

- జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్

నవతెలంగాణ-రామన్నపేట

జులై 30న వలిగొండలో నిర్వహించే సీపీఐ(ఎం) పార్టీ జిల్లా విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని ఆ పార్టీ జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ పిలుపునిచ్చారు. శుక్రవారం మండలంలోని సిరిపురం గ్రామంలో ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ప్రజా సమస్యలపై చర్చించి ఉద్యమ కార్యాచరణ చేసేందుకు విస్తృత స్థాయి సమావేశం నిర్వహిస్తున్నామన్నారు. సమావేశానికి పార్టీ మండల స్థాయి, గ్రామ శాఖ కార్యదర్శులు, ప్రజా ప్రతినిధులు హాజరుకావాలన్నారు. ఈ సమావేశంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు మేక అశోక్‌రెడ్డి, మాటూరి బాలరాజు, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, మాజీ ఎంపీటీసీ బడుగు రమేష్, కూనూరు గణేష్, పల్లె సత్యం తదితరులు పాల్గొన్నారు.

కార్మికుల ఊసే ఎత్తని బడ్జెట్

- సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు



నవతెలంగాణ-సూర్యాపేట

ప్రభుత్వం ప్రవేశ పెట్టిన 2024-25 బడ్జెట్‌లో కార్మికుల కోసం ఒక్కపైసా కూడా కేటాయించక పోవడంతో పాటు చేసినా కేటాయింపులు పేపర్ వరకు పరిమితం కాకుండా ఖర్చు చేయాలనీ సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కార్యక్రమంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రెండు లక్షల కోట్ల బడ్జెట్ కేటాయింపులు కార్మిక వర్గానికి ఏ మాత్రం ప్రయోజనం కలిగించే అవకాశం లేదన్నారు. వైద్య రంగంలో పని చేస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికుల కనీస వేతనాలు విషయాన్ని బడ్జెట్‌లో చూపక పోవడం పేద వర్గాల కార్మికుల పట్ల ప్రభుత్వ చిత్త శుద్ధి అర్థం అవుతుందన్నారు. జిల్లాకొక ఈ ఎస్ ఐ హాస్పిటల్ నిర్మించాలని, గ్రామ పంచాయతీ కార్మికులకు ప్రతీ నెల వేతనాలకు ప్రత్యేక బడ్జెట్ కేటాయింపులు చేసి నేరుగా వారి అకౌంట్ లోకి వెయ్యాలన్నారు. అసంఘిటిత రంగ కార్మికులకు పింఛన్లు ఇందిరమ్మ ఇళ్లు ఇవ్వాలన్నారు. ఈ సమావేశం లో సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు ఎం రాంబాబు, జిల్లా కమిటీ సభ్యులు సాయి కుమార్, ఎల్లయ్య, లింగయ్య పాల్గొన్నారు.

కార్యకర్తలే నా బలం

- మాజీమంత్రి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



గత పది సంవత్సరాల నుండి తన వెంటే వుంటున్న కార్యకర్తలే తన బలమని మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి అన్నారు. రెడ్, వైట్ హౌస్ ఇన్‌చార్జ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు గొట్టెముక్కుల నరేందర్ నాయుడు జన్మదినం సందర్భంగా శుక్రవారం స్థానిక వైట్ హౌస్‌లో జరిగిన జన్మదిన వేడుకలో ఆయన పాల్గొని మాట్లాడారు. పార్టీలో గత కొన్ని సంవత్సరాలుగా ఎన్నో ఆటుపోట్లు ఎదురైన సందర్భంలో తన వద్ద లబ్ది పొందిన నాయకులు నయ వంచన చేసి వెళ్లినప్పటికి కార్యకర్తలు మాత్రం పార్టీ విడకుండా చెక్కు చెదరకుండా తన వెంటే ఉన్నారని కొనియాడారు. అందులో నరేందర్ నాయుడు కూడా పార్టీ కోసం శ్రమించాడని తెలిపారు. కార్యకర్తలకు ఎలాంటి ఇబ్బందులు ఉన్న వెంటనే తన దృష్టికి తీసుకుని రావాలని కోరారు. ఈ సందర్భంగా ఏఐసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు కొప్పుల వేణా రెడ్డి, పోతు భాస్కర్ తదితరులు నరేందర్ నాయుడు కు కేక్ తినిపించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నరేందర్ తనకు శుభాకాంక్షలు తెలియజేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలిపారు.

పేదలకు నాణ్యమైన వైద్యం అందించాలన్నదే ప్రభుత్వ లక్ష్యం

- ఆగస్టు చివరి నాటికి నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాల పనులు పూర్తి
- మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



నల్గొండ నూతన ప్రభుత్వ వైద్య కళాశాల భవనాన్ని ఆగస్టు చివరినాటికి పూర్తి చేసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డితో ప్రారంభిస్తామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. శుక్రవారం ఆయన జిల్లా కేంద్రం సమీపంలోని ఎస్ ఎల్ బి సి కాలనీ వద్ద నిర్మాణంలో ఉన్న ప్రభుత్వ వైద్య కళాశాల పనులను జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డితో కలిసి తనిఖీ చేశారు. అనంతరం మీడియా ప్రతినిధులతో మంత్రి మాట్లాడుతూ ఆగస్టు చివరి నాటికి పనులను పూర్తి చేసి ప్రభుత్వ వైద్య కళాశాలను విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురానట్లు తెలిపారు. ప్రస్తుతం ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలో నిర్వహిస్తున్న ప్రభుత్వ వైద్య కళాశాలలో విద్యార్థులు, ప్రొఫెసర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, దీన్ని దృష్టిలో ఉంచుకొని గత ఆరు నెలల నుండి వైద్య కళాశాల పనులను వేగవంతం చేశామని చెప్పారు. ఉస్మానియా, గాంధీ, కాకతీయ తర్వాత ఎక్కువ మంది రోగులు వస్తున్నది నల్గొండ ప్రభుత్వ ఆసుపత్రికే నని తెలిపారు. ఈ వైద్య కళాశాల పూర్తయితే విద్యార్థులకు ఎంతో వీలుగా ఉంటుందన్నారు. ఇప్పటివరకే 95 శాతం పనులు పూర్తయ్యాయని, బాలికల వసతిగృహం సెప్టెంబర్‌లో పూర్తవుతుందని, పనులలో నాణ్యత ఉండాలని ఆయన ఇంజనీరింగ్ అధికారులు, కాంట్రాక్టర్ ను ఆదేశించారు. రాష్ట్రంలోనే నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలను ఉత్తమ వైద్య కళాశాలగా, మోడల్ వైద్య కళాశాలగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తామన్నారు. వైద్యం కోసం పేద ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రుల వైపు చూస్తున్నారని,ప్రైవేట్ ఆస్పత్రికి వెళ్లి అప్పుల పాలవుతున్నారని, దీనిని దృష్టిలో ఉంచుకొని తమ ప్రభుత్వం ఆరోగ్యశ్రీ పరిమితిని 5 లక్షల నుండి 10 లక్షలకు పెంచాలని, నల్గొండ ప్రభుత్వ వైద్య కళాశాలలో ఆరోగ్యశ్రీ సైతం అమలు చేస్తామని, అన్ని వసతులు కల్పిస్తామని, ముఖ్యంగా సిబ్బందికి ట్రాన్స్పోర్ట్ కోసం రెండు ఏసీ బస్సులు ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. తాగునీరు, సివిల్ పనులు, విద్యుత్తు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేస్తామన్నారు. నర్సింగ్ కళాశాలకు 20 కోట్ల రూపాయలు మంజూరయ్యాయని, నర్సింగ్ కళాశాలను సైతం ఇదే క్యాంపస్ లో నిర్మించనున్నట్లు మంత్రి వెల్లడించారు. జిల్లా కలెక్టర్ సి.నారాయణ రెడ్డి, ప్రభుత్వ వైద్య కళాశాల ప్రిన్సిపల్ తదితరులు ఉన్నారు.

గ్రామాలకు నిధులు కేటాయించాలని ధర్నా

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

భువనగిరి మండలంలోని గ్రామాలకు నిధులు కేటాయించాలని కోరుతూ శుక్రవారం సీపీఐ(ఎం) భువనగిరి మండల కమిటీ ఆధ్వర్యంలో ఎంపీడీఓ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు.సూపరింటెండెంట్‌కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆ పార్టీ మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ మాట్లాడుతూ భువనగిరి మండలంలోని అన్ని గ్రామాలకు నిధులు లేక మౌలిక సదుపాయాలు లేక ప్రజలు చాలా ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. గ్రామాల్లో దోమలబెడద, కుక్కలు, కోతులు ప్రజలపై దాడి చేస్తున్నాయన్నారు.అర్హులైన వారందరికీ 150 గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి 10 లక్షల రూపాయలు ఇవ్వాలని కోరారు.నూతన రేషన్ కార్డులను, పెన్షన్‌ను వెంటనే మంజూరు చేయాలని, హనుమాపురం నుండి అనంతరం వరకు బీటీ రోడ్ వేయాలని, కురుమ గూడెం నుండి మన్నె వారి పంపు వరకు బీటీరోడ్డు వేయాలని కోరారు.బస్వాపురం నుండి హన్మాపురం వరకు రోడ్డు వేయాలని, నందనం, సిరివేరికుంట మధ్యలో ఆగిపోయిన బిడ్జిని వెంటనే పూర్తి చేయాలని, అనాజిపురం నుండి జంపల్లి మధ్యలో చిన్నేరు వాగు నూతన బిడ్జి నిర్మాణం చేయాలని, నమాజ్‌పల్లి నుండి తుక్కారం బీటీ రోడ్డు మార్చాలని, చీమల కొండూరు నుండి ముస్తాలపల్లి వరకు బీటీ రోడ్డు వేయాలని, ముస్తాలపల్లి నుండి మోటకొండూర్ రోడ్డు వేయాలని, బస్వాపురం నుండి గంగసానిపల్లి వరకు రోడ్డు వేయాలని, పెంచికల్‌పహాడ్ వెళ్లే దారిలో అండర్‌పాస్ రోడ్డు నిర్మాణం చేయాలని, ముత్తిరెడ్డిగూడెం గ్రామ ప్రజలకు ఉపయోగపడే బస్వాపూర్ రిజర్వాయర్‌కాలువపై బిడ్జి నిర్మించాలని కోరారు. బస్వపూర్ గ్రామంలో గతంలో కేటాయించిన ఇంటి స్థలంలో మౌలిక సదుపాయాలు కల్పించి, నిర్మాణానికి 10 లక్షల రూపాయలు మొదట విడుదల చేయాలని డిమాండ్ చేశారు.డిమాండ్లను పరిష్కరించని



ఎడల రానున్నరోజుల్లో పెద్దఎత్తున రాస్తారోకోలు, ధర్నాలు చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఆపార్టీ మండల కార్యదర్శి వర్గ సభ్యులు ఎదునూరి మల్లేశం, అన్నంపట్ల కృష్ణ, కొండమడుగు నాగమణి, మండల కమిటీ సభ్యులు మోటే ఎల్లయ్య, అబ్దుల్లాపురం వెంకటేష్, పాండాల మైసయ్య, శాఖ కార్యదర్శులు నరాల చంద్రయ్య, ఏదునూరు వెంకటేష్, కూకుట్ల కృష్ణ, పార్టీ నాయకులు బండి శ్రీను, దయ్యాల మల్లేశ్, బొల్లెపల్లి కిషన్, కొల్హారు సిద్దిరాజు, కునుమ మధు పాల్గొన్నారు.

ఆయిల్‌ఫామ్ సాగుపై రైతులకు అవగాహనా సదస్సు

నవతెలంగాణ-చివ్వెంల

ఆయిల్ ఫామ్ సాగు చేయడం వల్ల రైతులకు అధిక లాభాలు ఉంటాయని జిల్లా ఉద్యాన శాఖ అధికారి నాగయ్య పేర్కొన్నారు. మండల పరిధిలోని తిరుమలగిరి గ్రామంలో రైతు వేదిక నందు శుక్రవారం ఆయా గ్రామాల రైతులకు ఆయిల్ ఫామ్ పంటలపై అవగాహన సదస్సు నిర్వహించి మాట్లాడారు. ఈ ఆయిల్ ఫామ్ సాగు చేయడం వలన రైతులకు అధిక లాభాలతో పాటు ఇతర పంటలు వేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల ఉద్యాన శాఖ అధికారి జగన్, వ్యవసాయ విస్తరణ అధికారి పవన్, పతంజలి కంపెనీ మేనేజర్, సిబ్బంది, రైతులు పాల్గొన్నారు.

స్టేట్ ఇన్నోవేషన్ సెల్‌ను సద్వినియోగం చేసుకోవాలి

నవతెలంగాణ-నూతనకల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నూతనంగా ఆవిష్కరించిన తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ కార్యక్రమాన్ని గ్రామీణ ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సునీత అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయంలో తెలంగాణ స్టేట్ ఇన్నోవేషన్ సెల్ కార్యక్రమ పోస్టర్‌ను విడుదల చేసి మాట్లాడారు. వివిధ గ్రామాలలోని ప్రజల నూతన ఆలోచనలు నూతన పనిముట్లు, కొత్త ఆలోచనలు ప్రజలకు ఉపయోగపడే నూతన యంత్రాలు ఆధునిక పనికిరాలను కనిపెడితే వాటిని ఈ వాట్సాప్ నెంబర్ 9100678543 కు పంపాలని తెలిపారు. వాటిని ప్రభుత్వం గుర్తించి వాటి అభివృద్ధి కోసం కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమానికి జిల్లా కో-ఆర్డినేటర్, రాజు ఎంపీవో శశికళ, ఏపిఓ శ్రీరాములు, పంచాయతీ కార్యదర్శులు, టీఏలు పాల్గొనినారు.

వికలాంగులకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించాలి

టీఆర్‌వీయస్ రాష్ట్ర అధ్యక్షుడు నయీమ్

నవతెలంగాణ-సూర్యాపేట

అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల మేనిఫెస్టోలో వికలాంగులకు చేయూత పథకం ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పిస్తామని ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని తెలంగాణ రాష్ట్ర వికలాంగుల సమితి రాష్ట్ర అధ్యక్షుడు షైక్.నయీమ్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక కార్యాలయం ఎదుట జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ప్రభుత్వం వెంటనే చేయూత పథకం కింద వికలాంగులకు 6000, వృద్ధులకు 4000 రూపాయల పెన్షన్ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం వికలాంగులకు ఇచ్చిన హామీని ఎందుకు అమలు చేయడం లేదని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో వికలాంగుల నాయకులు కర్నాటి జయకృష్ణ, మెంతబోయిన అంజయ్య, ఎరుకల రవి, ప్రభు కుమార్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థిదశ నుండే నాయకత్వ లక్షణాలు అలవరుచుకోవాలి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

విద్యార్థి దశనుండే నాయకత్వ లక్షణాలను అలవాటు చేసుకోవాలని ఎస్‌ఐ ముత్తయి అన్నారు. శుక్రవారం పట్టణంలోని పెరల్స్ ఎన్ఫినేటి ఇన్ఫినీటి ఇంటర్ నేషనల్ పాఠశాలలో నిర్వహించిన ఇన్వెస్టి ట్యూర్ సర్మని కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. విద్యార్థులు జాతీయ భావాలను పరోపకారం నిజాయితీ వంటి విషయాలను పెంపొందించుకోవాలన్నారు. అనంతరం హౌస్ కెప్టెన్ బ్యాడ్జీలను ప్రదానం చేశారు పాఠశాల స్పెషల్ ఆఫీసర్ డిసి ప్రకాష్ మాట్లాడుతూ తమ పాఠశాలలో విద్యతోపాటు అన్ని రంగాలలో ప్రావీణ్యం ఉండేలా విద్యార్థులను తీర్చిదిద్దుతున్నామన్నారు ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ మురుగన్ టీం అడ్మిన్ కోటేశ్వరరావు మౌనిక పాల్గొన్నారు.

పత్తి పంట యాజమాన్య పద్ధతులపై అవగాహన

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండలంలో అధిక సాంద్రత పద్ధతిలో సాగుచేస్తున్న ప్రత్తి పంటను శుక్రవారం కేవీకే సస్యరక్షణ శాస్త్రవేత్త డి ఆదర్శ్, మృత్తిక శాస్త్రవేత్త ఏ కిరణ్ సందర్శించారు. ఈ సందర్శనలో భాగంగా ప్రస్తుతం ప్రత్తి పంట 45-50 రోజుల దశలో ఉన్నట్లు, గత రెండు మూడు రోజులు వర్షాలు కురవడం, నేలలో తగిన తేమ ఉండటం వలన ప్రస్తుతం ఎరువులను వేసుకోవడం అనుకూలమని, మరియు వాతావరణంలో తేమ శాతం ఎక్కువగా ఉండటం వలన రసం పీల్చే పురుగులు అయిన పచ్చదోమ, తెల్లదోమ, పెనుబంక గమనించినట్లు, కావున వెంటనే వేప నూనె 5 మి.లీ. లీటరు నీటికి ఆసిఫేట్ 1.5 గ్రా లేదా ఇమిడక్లోప్రిడ్ 0.3 మి.లీ లేదా అసిటామీప్రైడ్ 0.2 గ్రా మృత్తిక శాస్త్రవేత్త ఏ కిరణ్ తెలిపారు. నీటికి కలిపి పిచికారి చేయాలని, అలాగే పసుపు రంగు జిగురు అట్టలు ఎకరానికి 20 చొప్పున అమర్చుకోవాలని ఆదర్శ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో యంగ్ ప్రొఫెషనల్ సంతోష్, రైతులు సైదులు, వెంకన్న, మధు, లక్ష్మి పాల్గొన్నారు.

మోడల్ స్కూల్ ఉపాధ్యాయుల నిరసన



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని లక్కారంలోని ప్రభుత్వ మోడల్ స్కూల్, కళాశాలలోని ఉపాధ్యాయులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం నిరసన కార్యక్రమం చేపట్టారు. రాష్ట్రవ్యాప్తంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులు 11 సంవత్సరాలుగా ఒకే చోట పనిచేస్తూ కుటుంబాలకు దూరంగా ఉంటున్నారని ఆవేదన వ్యక్తంచేశారు. బదిలీలు లేక ఇబ్బంది పడుతున్నామన్నారు. తమకు వెంటనే బదిలీలు, పదోన్నతులు చేపట్టాలని కోరారు. 010 పద్దు ద్వారా వేతనాలు ఇవ్వాలని, హెల్త్ కార్డులు జారీచేయాలని, ఖాళీగా ఉన్న పోస్టులు భర్తీ చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్‌చేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ దీపాజోషి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి

నవతెలంగాణ-కోదాదరూరల్



వ్యవసాయ బావిలో పడి వ్యక్తి మృతి చెందిన ఘటన మండల పరిధిలోని గుడిబండ గ్రామంలో శుక్రవారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మండల పరిధిలోని గుడిబండ గ్రామానికి చెందిన కాలతిరిపి నాగరాజు (35) గ్రామంలోని ఓ వ్యవసాయ భూమిలో ఉన్న బావిలో మోటారు రిపేరు పని నిమిత్తం వెళ్లాడు. బావిలోకి దిగి మోటార్‌ను పైకి తీసేందుకు ప్రయత్నిస్తున్న క్రమంలో బావిలో ఉన్న నాచుకు చిక్కుకొని ఊపిరాడక చనిపోయాడు. విషయం తెలుసుకున్న స్థానికులు బావి వద్దకు వచ్చి మృతదేహాన్ని తీయడానికి ప్రయత్నించారు. కానీ ఎంతకూ రాకపోవడంతో ఫైర్ పోలీస్ సిబ్బంది చేరుకుని మృతదేహాన్ని హుక్కుకు దొరకడంతో గ్రామస్తుల సహాయంతో బయటకు తీశారు. విషయం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుడి భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

30 నుంచి గిరిజన సంఘం చైతన్య సదస్సులు

నవతెలంగాణ-నేరేడుచర్ల

ఈ నెల 30, 31 తేదీల్లో మఠంపల్లి మండల కేంద్రంలో జరిగే తెలంగాణ గిరిజన సంఘం సూర్యాపేట జిల్లా స్థాయి కార్యకర్తల చైతన్య సదస్సును జయప్రదం చేయాలని తెలంగాణ గిరిజనసంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు భూక్య పాండు నాయక్ పిలుపు నిచ్చారు. శుక్రవారం నేరేడుచర్ల మండల కేంద్రంలో కరపత్రం విడుదల చేస్తూ ఆయన మాట్లాడారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ గిరిజన సంఘం జిల్లా అధ్యక్షులు మాలోత్ బాలునాయక్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు కొదమగుండ్ల నగేష్ ప్రజా సంఘాల నాయకులు గుర్రం ఏసు వెంకటేశ్వర్లు బుర్రి శ్రీనుశివ పాల్గొన్నారు.

ఘనంగా ఒలంపిక్ ప్రారంభ వేడుకలు

నవతెలంగాణ-కోదాదరూరల్



పారిస్‌లో మొదలైన 33వ ఒలంపిక్స్ వేడుకలను పురస్కరించుకుని పట్టణ పరిధిలోని కొమరబండలోని తేజ విద్యాలయంలో ఒలంపిక్స్ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జాతీయ కబడ్డీ క్రీడాకారుడు, రిటైర్డ్ వ్యాయామ ఉపాధ్యాయులు వేనెపల్లి శ్రీనివాసరావు మాట్లాడారు. పిల్లల్లో క్రీడా స్ఫూర్తిని నింపటం, శాంతి, స్నేహ సౌభ్రాతృత్వం అలవర్చేందుకు ఆటల పోటీలు ఉపయోగ పడగలవని అన్నారు. విద్యార్థులు (25) దేశాల పేరుతో ఒలంపిక్ ర్యాలీ నిర్వహించారు. ప్రతి దేశం తరపున వారు ఆయా దేశాల జాతీయ జెండాలను పట్టుకుని మైదానం అంతా కలియతిరిగారు. గ్రీసు దేశ జెండా ముందు వరుసలో నిలుపగా దానిని భారతదేశ జెండాతో తరువాత జట్టు అనుసరించారు. చివరి వరుసగా ఒలంపిక్ ఆతిధ్య దేశమైన ఫ్రాన్స్ పాల్గొన్నట్లుగా విద్యార్థులు ర్యాలీ నిర్వహించారు. ముందుగా కోదాడ భారత క్రీడాప్రాధికార సంస్థ ప్రతినిధి నర్సింహరావు ఒలంపిక్ జ్యోతి ప్రజ్వలనంతో ప్రారంభించారు. ఈ కార్యక్రమాలను కౌన్సిలర్ మదార్, పోతగంటి నాగేశ్వరరావు, పాఠశాల మార్గదర్శకులు వి సోమిరెడ్డి ,పాఠశాల ప్రిన్సిపల్ వి. రమాసోమిరెడ్డి, వైస్ ప్రిన్సిపల్ వేణు గోపాల్ పాఠశాల కో- ఆర్డినేటర్ జోస్ సామ్యూల్ పాల్గొన్నారు.

5

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి

శనివారం | జులై 27, 2024 | www.navatelangana.com

బడిపిల్లలకు బ్యాగులు పంపిణీ

నవతెలంగాణ-రామన్నపేట

రామన్నపేట మండలంలోని కక్కిరేణి గ్రామంలో ప్రాథమిక, ఉన్నత పాఠశాల విద్యార్థులకు పీవీపీ ఎం.రావు మెమోరియల్, పీకే మెహర్ (యూఎస్ఏ) సమకూర్చిన అవసరమైన స్కూల్ బ్యాగులను, ఇతర వస్తువులను బెస్ట్ సేవా సొసైటీ వ్యవస్థాపకులు బుక్కా ఈశ్వరయ్య శుక్రవారం అందజేశారు.ఈ కార్యక్రమంలో బెస్ట్ సేవా సొసైటీ చైర్మెన్ కర్నాటి వెంకటేశ్వర్లు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్‌జీ, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మెన్ చిల్ల ప్రేమలత మురళీకృష్ణ, గ్రామ పెద్దలు పిట్ట రాంరెడ్డి, దాచేపల్లి ఈశ్వరయ్య, ఆర్గనైజర్ వేముల సైదులు, ఉపాధ్యాయులు చొల్లేటి రాజన్‌బాబు, భద్రయ్య, గణేష్, గోపాల్‌రెడ్డి, శ్రీనివాసరావు, కృష్ణ, అంగన్వాడీ టీచర్స్ సుధా, యశోద, ఉమా, స్వర్ణలత, స్వప్న పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసిన ఆర్డీవో

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో మధ్యాహ్న భోజనాన్ని ఆర్డీవో సూర్యనారాయణ శుక్రవారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మధ్యాహ్న భోజనంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలి అని నిర్వాహకులకు సూచించారు. పాత్రలు ఎప్పటికప్పుడు పరిశుభ్రంగా ఉంచాలి అని తెలిపారు. ఎటువంటి సమస్య ఉన్న తమ దృష్టికి తీసుకుని రావాలి అని ఉపాధ్యాయులకు ప్రిన్సిపాల్ కి సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బడుగుల సైదులు, బడుగుల సైదులు పాల్గొన్నారు.



విద్యార్థులకు పౌష్టికాహారం అందించాలి

- రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ శ్రీనివాస్‌రెడ్డి

నవతెలంగాణ-బీబీనగర్



వసతి గృహాల్లో ఉండే విద్యార్థులకు పౌష్టిక ఆహారాన్ని అందించాలని రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మెన్ గోలి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం బీబీనగర్ మండల కేంద్రంలోని ఉన్న బిసి, ఎస్సి సోషల్ వెల్ఫేర్ కళాశాలతో పాటు అంగన్వాడీకేంద్రాలను అలాగే రేషన్ దుకాణాన్ని పరిశీలించారు.ఈ సందర్భంగా కళాశాలలోని విద్యార్థులకు వడ్డించే మధ్యాహ్న భోజనాన్ని పరిశీలించారు.అనంతరం కళాశాలలోని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం పెడుతున్నారా లేదా అని కళాశాల ప్రిన్సిపాల్ రూపను, రీజినల్ కోఆర్డినేటర్ రజిని ప్రశ్నించారు. విద్యార్థుల నుండి తమకు ఫిర్యాదులు వచ్చినట్లయితే సుమోటగా కేసు నమోదు చేసుకొని వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.కళాశాలలో చాలామంది విద్యార్థులు రక్తహీనతతో బాధపడుతున్నట్లుగా గుర్తించామన్నారు. వారికి సరైన సమయంలో వైద్య సేవలు అందించి పౌష్టికమైన ఆహారాన్ని అందించాలని కళాశాల అధికారులకు సూచించారు.రేషన్ దుకాణాల్లో సరైన పద్ధతిలో బియ్యాన్ని అందించడం లేదని తమ దృష్టికి వచ్చిందని ఇకనుంచి రేషన్ దుకాణాల్లో వేలిముద్రల ద్వారా బియ్యాన్ని సరఫరా చేయాలని బియ్యం నిల్వచేసే గోడౌన్లు వద్ద జిల్లా అధికారులు పేర్లు నెంబర్లు సూచించే విధంగా బోర్డులు ఏర్పాటు చేయాలని జిల్లా అధికారులకు ఆదేశించారు.ఈ కార్యక్రమంలో కమిషన్ కమిటీ సభ్యులు ఆనంద్, శారద, భారతి,జ్యోతి,జిల్లా సివిల్ సప్లై అధికారులు,తహసీల్దార్ శ్రీధర్,ఎంపీడీవో శ్రీనివాస్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసమస్యలను పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-తుర్కపల్లి

మండలంలోని శుక్రవారం అన్ని గ్రామ పంచాయితీలలో ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో తహసీల్దార్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండల కార్యదర్శి పోతరాజు జహంగీర్ మాట్లాడుతూ తుర్కపల్లి మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో ఉన్న స్థానిక సమస్యలను వెంటనే పరిష్కారం చేయాలని కోరారు. మండలకేంద్రంలోని నిర్మించిన డబుల్ బెడ్ రూములు ఇండ్లకు నాలుగు లైన్ల మోరీలు ఉన్నవి, వీటిని ఇండ్ల చివరి వరకు నిర్మించక మధ్యలోనే వదిలేయడం వల్ల నానాఇబ్బందులు పడుతున్నారన్నారు. వినతిపత్రం అందజేసిన వారిలో ఆ పార్టీ మండల కమిటీ సభ్యులు గడ్డమీది నర్సింహ, తూటి వెంకటేశం, సిల్వర్ పెంటయ్య, ఆవుల కలమ్మ, కోట నాగరాజు, లక్ష్మయ్య,స్వామి, ఎల్లోజ్ వెంకటేశం, శ్రీహరి, ఆకులభాస్కర్, రాజు, కడయ్య ఉన్నారు.



మెటల్‌రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలి

నవతెలంగాణ-వలిగొండరూరల్

చిత్తాపురం నుండి వేములకొండ వెళ్లే అధ్వానంగా మారిన మెటల్‌రోడ్డుకు వెంటనే మరమ్మతులు చేపట్టాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి సిర్పంగిస్వామి డిమాండ్ చేశారు.శుక్రవారం ఆ పార్టీ చిత్తాపురం గ్రామ శాఖ ఆధ్వర్యంలో పోరుబాట కార్యక్రమం నిర్వహించారు.అధ్వానమైన చిత్తాపురం వేములకొండ రోడ్డును పరిశీలించిన అనంతరం నిరసన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా సిర్పంగిస్వామి మాట్లాడుతూ చిత్తాపురం వేములకొండ గ్రామాల మధ్యన ఉన్న మెటల్‌రోడ్డు పూర్తిగా గుంతలమయమై ఆ రోడ్డు ద్వారా వెళ్తున్న ప్రజలు రైతులను తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే నూతన మెటల్ రోడ్డును నిర్మించాలని డిమాండ్ చేశారు.అదేవిధంగా చిత్తాపురం నుండి ముద్దాపురం వరకు వెళ్లే మట్టి రోడ్డుగుంతలుగా ఏర్పడిందని, దీనిపై బీటీరోడ్డు వేయాలని డిమాండ్ చేశారు. గ్రామంలో ఇండ్లు లేని పేదలందరికీ ఐదు లక్షల రూపాయలను మంజూరు చేస్తూ ఇండ్ల నిర్మాణం చేపట్టాలని, పెన్షన్లు రేషన్ కార్డులు రాని వారందరికీ పెన్షన్లు, రేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో సిపిఐ (ఎం) జిల్లా నాయకులు ఈర్లపల్లి ముత్యాలు, సీపీఐ(ఎం) శాఖ కార్యదర్శి ఏటేలి నర్సింహ, సహాయ కార్యదర్శి వల్లమల్ల కృష్ణ, నాయకులు కందుల భిక్షం, భూపతి రాములు,కందుల మచ్చగిరి, నాయకులు నిశాంత్,కృష్ణ పాల్గొన్నారు.



అరుణకు జాతీయ ఉత్తమ మహిళా జర్నలిస్టుగా అవార్డు

నవతెలంగాణ-ఆత్మకూరుఎం

హైదరాబాద్ హబ్సిగూడ లోని సుప్రభాత్ హోటల్‌లో ప్రగతి ఫౌండేషన్, వల్లూరి ఫౌండేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన గురుపూజ మహోత్స అవార్డు కార్యక్రమంలో అంజలి కేబుల్ టీవీ,బహుజన 9 న్యూస్ ఛానల్‌లో జర్నలిస్టుగా పనిచేస్తున్న మండల కేంద్రానికి చెందిన తవిటి అరుణకు జాతీయ ఉత్తమ మహిళా జర్నలిస్టు అవార్డును సినీ యాక్టర్ పృథ్వీరాజ్ అందజేశారు.ఈ సంద ర్భంగా అరుణ మాట్లాడుతూ తమకు అవార్డు రావడంతో బాధ్యత పెరిగిందని, ప్రజా సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి ప్రజావాణిని వినిపిస్తానని తెలిపారు. అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందన్నారు.ఈ కార్యక్రమంలో చిక్కడపల్లి సీఐ సీతయ్య, వల్లూరి ఫౌండేషన్, యాదాద్రిప్రగతి ఫౌండేషన్ నేషనల్ చైర్మెన్ శ్రీనివాస్‌రాజు, టీవీ సీరియల్ యాక్టర్ స్వామి తదితరులు పాల్గొన్నారు.



మునిపంపుల గ్రామ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-రామన్నపేట

మండలంలోని మునిపంపుల గ్రామంలో అపరిష్కృతంగా పేరుకుపోయిన గ్రామ సమస్యలను పరిష్కరించాలని సీపీఐ(ఎం) గ్రామ శాఖ కార్యదర్శి తొలుపునూరి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. శుక్రవారం గ్రామ సమస్యలపై పార్టీ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామం నుండి బోటిమీదగూడం వెళ్ళే దారి బురదమయంగా మారి కనీసం ప్రజలు నడవలేని పరిస్థితి నెలకొన్నదన్నారు. గ్రామంలో ప్రధాన బిటి రోడ్డు గుంతలమయంగా మారి ప్రమాదాలు జరుగుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారన్నారు.ప్రత్యేకాధికారుల పర్యవేక్షణ లేక గ్రామంలో చిన్న పని చేయాలన్నా నిధులు లేవని అధికారులు చెబుతున్నారన్నారు.వీధులన్ని బురదమయంగా మారి చేరువులను తలపిస్తున్నాయన్నారు.వీధిలైట్లు, పారిశుధ్యం సమస్య పరిష్కరించి ప్రజలను సీజనల్ వ్యాధులనుండి రక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆపార్టీ నాయకులు తాళ్ళపల్లి జితేందర్, జోగుల శ్రీనివాస్, యాదాసు నర్సింహ, మేడి బాషయ్య, సిరిశాల యాదగిరి, బూడిద నర్సింహ, బెజ్జంకి శివాచారి, బత్తిని సందీప్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.



విద్యారంగం బడ్జెట్‌పై మరోసారి పునరాలోచించాలి

నవతెలంగాణ-వలిగొండ

మండలకేంద్రంలోని జూనియర్ కళాశాల వద్ద రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పత్రాలను ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం దహనం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు వేముల నాగరాజు మాట్లాడుతూ ఈ కార్య క్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా నాయకులు బుగ్గ ఉదయ్ కుమార్, మైసోళ్ల నరేందర్, ఏషోఫ్, మణికంఠరెడ్డి, బిందు, అశ్విత, మనోజ్, దుర్గాప్రసాద్, సాయిశివ తదితరులు పాల్గొన్నారు.



విద్యారంగానికి 30 శాతం నిధులు కేటాయించాలి

- ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో బడ్జెట్ పత్రాలు దహనం

నవతెలంగాణ-మిర్యాలగూడ

విద్యారంగానికి 30శాతం నిధులు కేటాయించాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో శుక్రవారం ప్రభుత్వ జూనియర్ కళాశాల ఎదుట బడ్జెట్ పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షులు నరేశ్ మాట్లాడుతూ అసెంబ్లీ సమావేశాల్లో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.3శాతం కేటాయించిందన్నారు.గత ఓటాన్ బడ్జెట్‌లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువ అన్నారు.గత బడ్జెట్‌లో విద్యారంగానికి 21,389 కోట్లు కేటాయించిందన్నారు. అది ప్రస్తుతం 21,292కోట్లు కేటాయించారన్నారు. ఈ నిధులతో ప్రస్తుతం ప్రభుత్వ విద్య అభివృద్ధి కాదని ఎస్ఎఫ్ఐ భావిస్తోందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ మేనిఫెస్టోలో పెట్టినట్లు ప్రతి మండలంలో తెలంగాణ మోడల్ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేస్తామని చెప్పింది కానీ దాని ఊసే ఈ బడ్జెట్‌లో లేదన్నారు.ప్రతి రెండు గ్రామాలకు ఒక గురుకులమన్నారని, దాని గురించి చర్చే లేదన్నారు. యూనివర్సిటీల అభివృద్ధి రాష్ట్రంలో 500 కోట్లతో ఎలా సాధ్యం అవుతుందని, వీటిలో ఉస్మానియా, మహిళా యూనివర్సిటీ రూ.200 కోట్లు పోనూ రూ.300 కోట్లు ఫలహారం పంచినట్లు పంచారన్నారు. యూనివర్సిటీల నిర్వహణ మినహా అభివృద్ధికి యూనివర్సిటీలు నోచుకోవు. ప్రజా ప్రభుత్వం ఎలా ప్రభుత్వ విద్యను అభివృద్ధి చేస్తుందో తెలపాలన్నారు. పాఠశాల విద్యారంగ లో ఖాళీలు భర్తీ ,మధ్యాహ్న భోజనం నిధులు, ఏకోపాధ్యాయ పాఠశాలలు, నూతన భవనాలు, లైబ్రరీ, మూత్రశాలలు, మౌలిక సదుపాయాలు కోసం ఈ నిధులు సరిపోవని చెప్పారు. గురుకులాలు నిర్మాణం కోసం కూడా కనీస నిధులు లేవు ఇప్పటికే రాష్ట్రంలో 800 పైగా గురుకులాలకు స్వంత భవనాలు లేవని, ఉన్న గురుకులాలు కూడా సరైన మౌలిక సదుపాయాలు లేవన్నారు. ఈబడ్జెట్‌లో ఆరేండ్ల నుండి పెండింగ్‌లో ఉన్న స్కాలర్ షిప్స్, ఫీజు రీయాంబర్స్‌మెంట్స్ 7 వేల కోట్ల పైగా పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ మిర్యాలగూడ డివిజన్ అధ్యక్ష కార్యదర్శులు జగన్, సైదానాయక్, టౌన్ కార్యదర్శి నుమన్,గర్ల్స్ కన్వీనర్ ప్రసన్న, మిర్యాలగూడ,దామరచర్ల కార్యదర్శులు వీరన్న,మణి, నాయకులు నాగ, పుష్ప, అనిల్, సమీర్, చరణ్, వెంకటేశ్వర్లు, బాబి తదితరులు పాల్గొన్నారు.



మిర్యాలగూడలో..



కొండమల్లేపల్లిలో..

దేవరకొండ : రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి 7.3శాతం నిధులు కేటాయించడాని నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ప్రతులను జాతీయరహదారిపై దహనం చేశారు.ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా సహాయ కార్యదర్శి బుడిగ వెంకటేష్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో విద్యారంగానికి కేవలం 7.3శాతం కేటాయించడం గత ఓటాన్ బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువ అన్నారు.ఈ కార్యక్రమంలో కార్తీక్, గణేష్, వంశీ, సంతోష్, చరణ్తేజ్, అఖిల్, హనుమంతు, శివ, ఆంజనేయులు, శ్రీశాంత్, నాగరాజు చరణ్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

కొండమల్లేపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 24-25 సంవత్సర బడ్జెట్ తెలంగాణ రాష్ట్ర విద్యారంగానికి నిధులు శూన్యమని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు రమావత్ లక్ష్మణ్ నాయక్ అన్నారు. శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలోని స్థానిక క్రాంతి జూనియర్ కళాశాల నందు విద్యార్థులతో కలిసి బడ్జెట్ కరపత్రాలను దహనం చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బడ్జెట్లో విద్యారంగానికి కేవలం 7.3శాతం నిధులేనని ఇది గత ఓటమి అకౌంట్ బడ్జెట్లో కేటాయించిన బడ్జెట్ కంటే తక్కువగా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం మండల అధ్యక్షుడు జై .చరణ్, ఇద్ది రాములు, రాకేష్, శివయ్య, అరవిందు, మహేష్, మౌనిక, స్వాతి, మంజుల, చందన, విద్యార్థులు పాల్గొన్నారు.

నా భూమిని కాపాడాలంటూ వికలాంగ రైతు వేడ్కోలు

- పెట్రోల్‌బాటిల్‌తో తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన

నవతెలంగాణ-రామన్నపేట

నా వ్యవసాయ భూమిని కాపాడాలని అధికారులను కన్నీటితో ఒక వికలాంగ రైతు వేడుకుంటున్న సంఘటన మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయం ముందు శుక్రవారం చోటుచేసుకుంది. బాధిత రైతు పెట్రోల్ బాటిల్ చేత పట్టుకొని కుటుంబ సభ్యులతో సహా ఆత్మహత్య చేసుకుంటానంటూ నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా బాధ్యత రైతు బోయిని అంజయ్య మాట్లాడుతూ నాకు రామన్నపేట మండలంలోని నీర్నెముల గ్రామంలో సర్వే నెంబరు 346 లో 3.30 ఎకరాల భూమి ఉంది. ఆ భూమి యొక్క సరిహద్దులు నిర్ణయించు కోవడానికి ఇటీవల స్థానిక తహశీల్దార్ కార్యాలయంలో టిపన్ కట్టి ప్రభుత్వ సర్వేయర్ తో భూమిని సర్వే చేయించాను. సర్వేయర్ చూపించిన సరిహద్దుల ప్రకారం రాతి కడీలు నాటామన్నారు.. అదే సమయంలో సరిహద్దు ప్రక్కన ఉన్న గ్రామానికి చెందిన కొందరు వ్యక్తులు దౌర్జన్యంగా కడీ లను విరకొట్టి దాడికి పూనుకున్నారన్నారు. స్థానిక పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేసిన పోలీసు అధికారులు కానీ, తహసిల్దార్ కానీ పట్టించుకోవడంలేదని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ విషయాన్ని అనేకమార్లు వివరించిన ఏ అధికారి కూడా పట్టించు కోకపోవడంతో భూమిని కాపాడుకోవడం కోసం గత్యంతరం లేక ఆత్మహత్యాయత్నం కు పాల్పడ్డానని ఆయన తెలిపారు. కొంతమంది పేరుమోసిన నాయకులు నేను వికలాంగుడిని అని చూడకుండా జులుం చేస్తున్నారన్నారు.స్థానిక ఎస్సై పి.మల్లయ్య కలగజేసుకుని కడీలు విరగొట్టిన వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇవ్వడంతో ఆందోళనను విరమించారు..



రోడ్లకు మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలు కాపాడాలి

- సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణారెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్



తిప్పర్తి మండలవ్యాప్తంగా గ్రామాల మధ్య ఉన్న రోడ్లని, అదేవిధంగా రోడ్లు లేని గ్రామాలకు కొత్త రోడ్లు వేసి పాత రోడ్లని మరమ్మతు చేయాలని, అవసరమైన గ్రామాలకు కొత్త రోడ్లు నిర్మించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు నన్నూరి వెంకటరమణరెడ్డి డిమాండ్ చేశారు. శుక్రవారం సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో సర్వే నిర్వహించి ఆందోళన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వాలు మారినా ప్రజల జీవితాలు మారలేదన్నారు. ముఖ్యంగా అద్దంకి హైవే నుండి కాశి వారి గూడెం, రాజుపేట కు వెళ్లే రోడ్డు అత్యంత ప్రమాదకరంగా మారిందన్నారు. మండల వ్యాప్తంగా దుప్పలపల్లి నుండి కంకణాలపల్లి, తందార పల్లి, మీదుగా పజ్జురు, వెంకట్రాదిపాలెం, ఇండ్లూరు వరకు ఉన్న రోడ్డు కూడా గుంతల మయం కావడం ద్వారా ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని విమర్శించారు.మండలం చుట్టూ కూడా ఇదే పరిస్థితి ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి మన్నెం భిక్షం, మండల కమిటీ సభ్యులు భీమగాని గణేష్, ఆకిటి లింగయ్య, జంజరాల ఉమా, కోట్ల గోవర్ధన్‌రెడ్డి, మాలి భార్గవి, ఏకలవ్య, దొంగరి నవీన్, నూర్‌మహ్మద్, కరీంపాషా పాల్గొన్నారు.

చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్‌జడ్జి కోర్టు ఏర్పాటుచేయాలని వినతి

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుచేయాలని సాగుతున్న ధర్నా శుక్రవారం మూడో రోజు కొనసాగింది. అదే విధంగా చౌటుప్పల్‌లో సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏర్పాటుచేయాలని, జీఓ 50ని రద్దుచేయాలని రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్.అంబేద్కర్ విగ్రహానికి, అనంతరం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో ఆర్డీఓ శేఖర్‌రెడ్డికి న్యాయవాదులు వేర్వేరుగా వినతిపత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షులు ఉడుగు శ్రీనివాస్‌గౌడ్, ప్రధానకార్యదర్శి రాపోలు వేణు, ఉపాధ్యక్షులు తాడూరి పరమేష్, సహాయకార్యదర్శి జెల్ల రమేష్, లైబ్రరీ సెక్రటరీ నర్రి స్వామి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ జక్కర్తి శేఖర్, మహిళా రిప్రెజెంటేటివ్ అల్లి స్వాతి, న్యాయవాదులు ముత్యాల సత్తిరెడ్డి, ఎలమోని శ్రీనివాస్, బాల్యం వెంకటాచలపతి, వాకిటి నర్సింహారెడ్డి, పాల పరమేశ్, తడక మోహన్, బిక్షమయ్య, బిక్షపతి, గంగదేవి రవీందర్, దేశబోయిన శ్రీశైలం, బడుగు శ్రీకాంత్, ఎమ్‌డి.ఖయ్యుమ్ పాషా, చామట్ల జంగయ్య శ్రీకాంత్, రాఘవేందర్, భరత్ పాల్గొన్నారు.



వానాకాలం పంటల పరిశీలన

నవతెలంగాణ-భువనగిరి కలెక్టరేట్

జిల్లాలోని వానకాలం పంటలను దక్షిణ తెలంగాణ మండల సహా పరిశోధన సంచాలకులు డాక్టర్ ఎం మల్లారెడ్డి పరిశీలించారు. శుక్రవారం భువనగిరి మండలంలోని వీరవెల్లి గ్రామంలో వరి సాగును పరిశీలించారు. జిల్లాలోని పలు ప్రాంతాలలో పత్తి, కంది, వరి పంటలను పరిశీలించారు. రాజా నగరంలో ప్రత్తి పంటలో పైపాటుగా డిఎపి ఎరువులను వాడటం గమనించి భాస్వరం ఎరువులను దుక్కిలోనే వేయాలని, పై పాటుగా చల్లరాదని రైతులకు సూచించారు.దీంతో పంట ఖర్చు పెరగడమే కాకుండా వేసిన ఎరువులు మొక్కలకు అందకుండా పోషకాల మధ్య సమతుల్యత దెబ్బతింటుందని వివరించారు. వరిలో ఎరువులు, కలుపు, తెగుళ్ల యాజమాన్యంలో తీసుకోవలసిన జాగ్రత్తలను రైతులకు వివరించారు. వ్యవసాయ విశ్వవిద్యాలయం యొక్క వరి , కంది చిరుసంచుల (మినికిట్) రకాలను పరిశీలించి, రైతుల అనుభవాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం యాదాద్రి భువనగిరి ఏరువాక కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ బి.అనిల్ కుమార్ ప్రత్తిలో రసం పీల్చు పురుగుల యాజమాన్యం గూర్చి రైతుల కు తెలిపారు. శాస్త్రవేత్త కె మమత ప్రత్తిలో ఎరువుల యాజమాన్యం గూర్చి తెలిపారు. అభ్యుదయ రైతులు కంచి మల్లయ్య, తారా దేవి, మంజుల పాల్గొన్నారు.



ఆగస్టు 11న ఉద్యమ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం

- కరపత్రాలు విడుదల చేసిన మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట

తెలంగాణ కళావేదిక ఆధ్వర్యంలో ఆగస్టు 11న జిల్లా కేంద్రంలోని బ్రాహ్మణ కళ్యాణ మండపంలో ఉద్యమ కళాకారుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహిస్తున్నట్లు తెలంగాణ కళావేదిక జిల్లా అధ్యక్షులు ఎర్ర అనుదీప్ తెలిపారు. శుక్రవారం స్థానిక మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి చేతుల మీదుగా ఉద్యమ కళాకారుల ఆత్మీయ సమ్మేళనం కరపత్రాలను విడుదల చేసి మాట్లాడారు. సభకు ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ బీర్ల అయిలయ్య, ఎమ్మెల్యేలు మందుల సామేల్, ఉత్తమ్ పద్మావతి, వేముల వీరేశం, మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిలు హాజరవుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపీసీసీ సభ్యులు రాంరెడ్డి సర్వోత్తమ్ రెడ్డి, కొప్పుల వేణారెడ్డి, తెలంగాణ కళావేదిక రాష్ట్ర కార్యదర్శి జువ్వాజి ప్రవీణ్ కుమార్, జిల్లా ఉపాధ్యక్షులు చెరుకు శైలేందర్, మహిళా అధ్యక్షురాలు జూలూరి' అంబిక, ఉపాధ్యక్షురాలు సంతోష, నల్లగొండ జిల్లా అధ్యక్షులు పందిరి సైదులు, ఉపాధ్యక్షులు కోడి భీమ్ ప్రసాద్, సూర్యాపేట నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు గంట నాగలక్ష్మి ఉపాధ్యక్షురాలు జ్యోతుల ప్రీతి, తుంగతుర్తి నియోజకవర్గ ఉపాధ్యక్షులు కందుకూరి అంజయ్య తదితరులు పాల్గొన్నారు.



మానవ అక్రమ రవాణాను వ్యతిరేకించాలి

నవతెలంగాణ-సూర్యాపేట

మానవ అక్రమ రవాణాన్ని వ్యతిరేకించి వారి హక్కులను కాపాడుదామని ఎస్సై లోకేష్ అన్నారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం పురస్కరించుకుని శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో కైలాస్ సత్యార్థి చిల్డ్రన్ ఫౌండేషన్ సౌజన్యంతో యాక్షన్ ఫర్ ఇంటిగ్రేటెడ్ డెవలప్మెంట్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. మానవ అక్రమ రవాణా చేయడం నేరమని పేర్కొన్నారు. దాని అరికట్టడానికి ప్రతి ఒక్కరు భాగస్వాములు కావాలన్నారు. చైల్డ్ ఆన్లైన్ 1098,122 100, నెంబర్లను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఎయిడ్ కోఆర్డినేటర్ రాజేష్ మాట్లాడుతూ పిల్లలను అక్రమ రవాణా చేయడం ద్వారా వ్యభిచార వృత్తులకు పిల్లలను దించడం, చట్టపరమైన నేరమని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు సునీత, బాలల పరిరక్షణ అధికారి నాగుల్ మీరా, సామాజిక కార్యకర్త శ్రీలక్ష్మి, ఎయిడ్ సోషల్ మొబిలైజర్స్ వగ్గు సోమన్న, ఎలంధర్, అంజలి, వెంకటేష్, అంగన్వాడి కార్యకర్తలు కవిత, సువర్ణ, పాఠశాల ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

రక్తదానంలో యువత ముందుండాలి

నవతెలంగాణ-రామన్నపేట



యువత చెడు అలవాటులకు దూరంగా ఉంటూ ఆరోగ్యవంతమైన జీవితాన్ని గడుపుతూ పది మందికి ఉపయోగపడే విధంగా రక్తదానం చేయడంలో ముందు ఉండాలని స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సూచించారు. కార్గిల్ విజయ్ దివాస్ పురస్కరించుకొని మాతృదేవోభవ పితృదేవోభవ సంస్థ వ్యవస్థాపక అధ్యక్షుడు కురుమేటి నవీన్ ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని గెస్ట్‌హౌజ్‌లో రక్తదానం శిబిరం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే వీరేశం మాట్లాడుతూ అన్ని దానాల్లో కెల్లా రక్తదానం మిన్న అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పీటీసీ పున్న లక్ష్మీ జగన్మోహన్, గంగుల వెంకట రాజారెడ్డి, మాజీ సర్పంచ్ శిరీషా పృథ్వీరాజ్, పీఏసీఎస్ చైర్మెన్ నంద్యాల భిక్షంరెడ్డి, హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ వీరన్న, మాజీ వైస్ ఎంపీపీ ఉపేందర్, సామాజిక కార్యకర్త నోముల యాదగిరి, ఎండి అక్రమ్, బట్టే సంతోష్‌కుమార్, కృష్ణ, వేముల సైదులు, మేడి రాజు, నోముల విష్ణు, అక్కినపల్లి సైదులు, చానకొండ మల్లికార్జున్, బోడ పవన్, ప్రహ్లాద తదితరులు పాల్గొన్నారు.

29న మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా

నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ పరిధిలోని వివిధ సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్‌చేస్తూ సీపీఐ(ఎం) మున్సిపల్ కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 29న మున్సిపల్ కార్యాలయం ముందు నిర్వహించే ధర్నాలో పార్టీ కార్యకర్తలు, నాయకులు, ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని ఆ పార్టీ మున్సిపల్ కార్యదర్శి బండారు నర్సింహా, జిల్లా కమిటీ సభ్యులు ఎమ్‌డి.పాషా, సీపీఐ(ఎం) మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ గోపగోని లక్ష్మణ్ పిలుపునిచ్చారు. శుక్రవారం చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని కందాల రంగారెడ్డి స్మారక భవనంలో ఆ పార్టీ మున్సిపల్ జనరల్‌బాడీ సమావేశం ఉష్కాగుల శ్రీనివాస్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జులై 1 నుండి మున్సిపల్ పరిధిలో సీపీఐ(ఎం) పోరుబాట కార్యక్రమం నిర్వహించిందన్నారు. ఈ పోరుబాటలో భాగంగా మున్సిపల్ పరిధిలో సీసీ రోడ్లు, డ్రయినేజీ సమస్య, నాగులకుంట సుందరీకరణ, గాంధీ పార్కు అభివృద్ధి, మధ్యలోనే ఆగిపోయిన మినీ ఇండోర్ స్టేడియం నిర్మాణం పూర్తిచేయాలని, సర్వీసు రోడ్ల నిర్మాణం, చెరువు అలుగు కాల్వ నిర్మాణం వంటి సమస్యలు వెలుగులోకి వచ్చాయన్నారు. సమస్యలన్నింటిని పరిష్కారం చేయాలని డిమాండ్‌చేశారు. ఈ సమావేశంలో పార్టీ మున్సిపల్ కార్యదర్శివర్గ సభ్యులు ఆకుల ధర్మయ్య, బత్తుల దాసు, బొడ్డు అంజిరెడ్డి, చీకూరి ఈదయ్య, ఎర్ర ఊషయ్య, నాయకులు బొమ్మకంటి కృష్ణ, చప్పిడి శ్రీనివాస్‌రెడ్డి, నెల్లికంటి నర్సింహా, గుణమోని రాములు, తొర్పునూరి మల్లేశ్, కలకుంట్ల శివ, దాసరి ప్రకాశ్ పాల్గొన్నారు.



మహిళ ప్రాణాన్ని కాపాడిన పోలీసులు

నవతెలంగాణ-కొండమల్లేపల్లి

ఉరివేసుకొని అపమారక స్థితిలోకి వెళ్లినటువంటి ఓ మహిళా ప్రాణాన్ని సమయానికి పోలీసులు తమ వాహనంలో ఆసుపత్రికి తరలించి పోలీసులు మహిళా ప్రాణాన్ని కాపాడిన సంఘటన శుక్రవారం కొండమల్లేపల్లి పట్టణంలో చోటుచేసుకుంది. వివరాల్లోకెళ్తే కొండమల్లేపల్లి మండల పరిధిలోని ఆంగోతు తండాకు చెందిన ఆంగోతు నందు,శ్రీను భార్యాభర్తలు. వీరు ఇంటి వద్ద గొడవ పెట్టుకోవడంతో క్షణికా వేశంలో భార్య నందు ఇంట్లో ఫ్యాన్‌కు ఉరేసుకొని వేలాడుతుండడంతో గమనించిన భర్త వెంటనే మరో వ్యక్తి సహాయంతో కిందికి దించి ద్విచక్ర వాహనంపై సాయంత్రం 6 గంటల సమయంలో ఆసుపత్రికి తరలిస్తుండగా మార్గమధ్యలో గల కొండమల్లేపల్లి పోలీస్‌స్టేషన్ వద్దకు రాగానే సమయానికి పోలీసులు రహదారిపై వాహనాలను తనిఖీ చేస్తున్నారు బైక్‌పై అపస్మారక స్థితిలో ఉన్న మహిళను గమనించి వెంటనే పోలీసులు తమ వాహనంలో దేవరకొండ ప్రభుత్వాస్పత్రికి తరలించి వైద్య చికిత్స అందించగా కొద్దిసేపటికి ఆ మహిళ ప్రాణాలు స్పృహలోకి రావడంతో ప్రాణాపాయ పరిస్థితి తప్పిందని డాక్టర్లు చెప్పడంతో బాధితురాలు ,కుటుంబ సభ్యులు కానిస్టేబుల్ మజీద్, రాములుకు, ఎస్సై రామ్మూర్తికి కృతజ్ఞతలు తెలిపారు.



ప్రమాదకరంగా కురారం రోడ్డు

- విన్నపాలు చేసినా పట్టించుకోని అధికారులు

నవతెలంగాణ-రాజపేట

రాజపేట మండలం కుర్రారం గ్రామానికి వెళ్లే రోడ్డు పక్కన ప్రమాద భరితంగా గుంతలు ఏర్పడ్డాయి. శుక్రవారం గ్రామస్తులు తమ ఆవేదనను వెలిబుచ్చారు.రాజపేట నుండి కుర్రారంకు వెళ్లే రోడ్డు వెంట రావులాలయ్య వ్యవసాయబావి వద్ద ప్రమాదాభరితంగా గుంతలు ఉన్నాయి. ఈ విషయాన్ని గ్రామపంచాయతీ కార్యదర్శికి ఫిర్యాదు చేసినప్పటికీ పట్టించుకోవడం లేదని రావి కొండల్‌రెడ్డి ఆరోపించారు. ప్రాణాపాయం కలగకముందే అధికారులు స్పందించి రోడ్డుపక్క గుంతలను కూల్చివేయాలని ప్రయాణికులను ప్రజలను రక్షించాలని కోరారు. గతేడాది కూడా ఇలాంటి గుంతలతో ప్రమాదాలు జరిగినట్టు తెలిపారు.



లక్ష్యాలను పూర్తి చేయాలి

నవతెలంగాణ-మిర్యాలగూడ

2024-2025 మెప్మా విభాగానికి సంబంధించి లక్ష్యాలను పూర్తిచేయాలని మెప్మా పీడీ ఎర్రమాద కర్నాకర్ అన్నారు. రుకురారం మున్సిపాలిటీలో పట్టణ స్థాయి బ్యాంకర్ల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా శక్తి కార్యక్రమాలపై బ్యాంకు రుణాలు అందించడం గురించి, విశ్వకర్మలోన్ గ్రౌండింగ్ గురించి, వీధి వ్యాపారుల లోన్ త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు.మున్సిపల్ కమిషనర్ ఎండి యూసుఫ్ మాట్లాడుతూ మహిళా శక్తి క్యాంటీన్‌కు సంబంధించి స్థలం గుర్తించామన్నారు.పొదుపు సంఘాల మహిళలు ముందుకు వస్తే వారిచే క్యాంటీన్లను ప్రారంభిస్తామన్నారు.ఈ కార్యక్రమంలో వివిధ బ్యాంక్ అధికారులు,మెప్మా టీఎంసీపీ పి.బక్కయ్య, కమ్యూనిటీ ఆర్గనైజర్లు శ్రీనివాస్, వెంకటేశ్వర్లు,టీఎల్ఎఫ్ ఓబీ సభ్యులు పాల్గొన్నారు.

మదర్‌థెరిస్సా నేషనల్ అవార్డు అందుకున్న జనయేత్రీ ఫౌండేషన్

నవతెలంగాణ-మిర్యాలగూడ రూరల్

జనయేత్రి..జనం కోసమె జనయేత్రీ అనే నినాదంతో అనేక రకాల సామాజిక సేవా కార్యక్రమాలు చేస్తూన్న జనయేత్రీ ఫౌండేషన్ మదర్‌థెరిస్సా నేషనల్ అవార్డు దక్కించుకుంది. స్థాపించిన నాటి నుండి ఉభయ తెలుగు రాష్ట్రాలలో గ్రామ, పట్టణ,జిల్లా,రాష్ట్ర వ్యాప్తంగా తమ సేవా కార్యక్రమాలను విస్తృతంచేశారు.ఫౌండేషన్ వ్యవస్థాపకులు డాక్టర్ మునీర్ అహ్మద్ షరీఫ్ కు గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారు ప్రపంచవ్యాప్తంగా సామాజిక సేవ సంస్థలలో వారు చేసిన సేవలను గుర్తించి థెరిసా నేషనల్ అవార్డును ప్రకటించినట్లు తెలిపారు. ఈనెల 28 న శ్రీ సత్య సాయి ఆడిటోరియం,లాట్ హి రోడ్, ప్రగతి విహార్ ఢిల్లీలో ప్రదానం చేయనున్నారు.అవార్డు ప్రదానం పట్ల ఉమ్మడి రాష్ట్రాల్లోని జనయేత్రి ఫౌండేషన్ కుటుంబ సభ్యులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో అధిక స్థానాలు కైవసం చేసుకోవాలి

నవతెలంగాణ-నకిరేకల్

రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో అధిక స్థానాలు కైవసం చేసుకునేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పని చేయాలని బీజేపీ జిల్లా ఉపాధ్యక్షులు మిర్యాల వెంకటేశ్వర్లు కోరారు. శుక్రవారం నకిరేకల్ పట్టణంలో ఆ పార్టీ పట్టణ కార్యవర్గ సమావేశం పట్టణ అధ్యక్షుడు పల్స శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో కిసాన్ మోర్చా ప్రధాన కార్యదర్శి గుడుగుంట్ల సాయన్న గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు వనం వేణు, పట్టణ ప్రధాన కార్యదర్శి పందాల సైదులు, ఉపాధ్యక్షులు కాడింగు నాగరాజు, నాయకులు చంద్రగిరి శీను, యన్నం వెంకటేష, తండు నాగరాజు, కనుకుర్తి నరేష్ పాల్గొన్నారు.

పెద్దవూర: రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని బీజేపీ జిల్లా అధ్యక్షురాలు మేకల పిలుపునిచ్చారు.శుక్రవారం మండలకేంద్రంలో అధ్యక్షులు ఏరుకొండ నర్సింహ ఆధ్వర్యంలో బీజేపీ మండల కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈసందర్భంగా స్వాతి మాట్లాడుతూ రాబోయే స్థానికసంస్థల ఎన్నికల్లో బీజేపీ సర్పంచులు, వార్డుసభ్యులు, ఎంపీటీసీలు ప్రతి గ్రామంలో గెలిపించుకోవాలని, ప్రతి గ్రామంలో చురుపైన కార్యకర్తలు క్రియశీల సభ్యత్వాలు నమోదు చేయాలన్నారు.కేంద్రప్రభుత్వ పథకాలు ప్రతి ఇంటికి చేరేలా వివరించాలని తెలిపారు. దీనికి గాను ఇప్పటినుంచే కార్యాచరణ చేపట్టాలని పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఈ కార్యక్రమంలో బీజేపీ పెద్దవూర మండల అసెంబ్లీ కన్వీనర్ పాల్తి శంకర్‌నాయక్, సీనియర్ నాయకులు చిట్టిమల్ల సరేష్, జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి ఏడుకొండ పద్మ, జూలకంటి మట్టారెడ్డి, మహిళా మోర్చా అధ్యక్షురాలు రమవత్ విజయ, కార్యవర్గ సభ్యులు దితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు పరామర్శ

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం గన్‌మెన్ శరత్ తండ్రి అనారోగ్యంతో మృతి చెందాడు. శుక్రవారం ఎమ్మెల్యే వీరేశం దంపతులు కనగల్ మండలం తేలుకంటి గూడెం గ్రామానికి వెళ్లి మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా నకిరేకల్ మునిసిపాలిటీ పరిధిలోని పదో వార్డుకు చెందిన మోరోజు పూలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందింది. శుక్రవారం వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు వారి వెంట నలగొండ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి, వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్, నకిరేకల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉన్నారు.

విద్యాబోధనను పరిశీలించిన ఎమ్మెల్యే..

నకిరేకల్ పట్టణంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉద్దీపన పాఠశాలను ఉద్దీపన చైర్మెన్ వీరేశం శుక్రవారం సందర్శించారు. చిన్నారులతో కాసేపు సరదాగా గడిపారు. విద్యార్థులకు బోధిస్తున్న తీరును పరిశీలించారు. వారిలోని అంతర్గత ప్రతిభను వెలికి తీసేందుకు ఉపాధ్యాయ బృందం కృషి చేయాలని సూచించారు. నేటి బాలలను రేపటి పౌరులుగా తీర్చిదిద్దడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో ముఖ్యమని, క్రమశిక్షణతో మెలిగే విధంగా చూడాలని ఉద్ఘాటించారు.

వ్యక్తిపై కోతుల దాడి

నవతెలంగాణ-చిట్యాలటౌన్

చిట్యాల మండలం వెలిమినేడు గ్రామంలో శుక్రవారం కొండాపురం లింగయ్య(75) ఇంటి ఆవరణలో విశ్రాంతి తీసుకుంటుండగా ఒకేసారి సుమారు 50 కోతులు అతనిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాయి.

ప్రభుత్వ దిష్టిబొమ్మ దహనం

నవతెలంగాణ-కోదాడరూరల్

రాష్ట్ర బడ్జెట్‌లో విద్యా రంగానికి కేవలం 7.3 శాతం నిధులు మాత్రమే కేటాయించడం, పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్ రియంబర్స్ మెంట్ ప్రస్తావన తెకపోవడన్ని నిరసిస్తూ పీడీఎస్యూ ఆధ్వర్యంలో స్థానిక రంగా థియేటర్ సెంటర్‌లో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను శుక్రవారం దహనం చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్యూ జిల్లా కార్యదర్శి ఎం చంద్రరావు మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా వసతి గృహాలకు, గురుకులాలకు సొంత భవనాలు లేక విద్యార్థులు అగ్గిపెట్టెలో పుల్లల్లాగా ఉంటూ ఇబ్బందులు పడుతున్న పరిస్థితి ఉందన్నారు. అలాగే పెండింగ్‌లో ఉన్న స్కాలర్షిప్, రియంబర్స్ మెంట్ 8వేల కోట్లు విడుదల చేయాలని లేని పక్షంలో పీడీఎస్యూ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఉద్యమానికైనా వెనుకాడబోమన్నారు. ఈ కార్యక్రమంలో పీడీఎస్యూ నాయకులు విజయ్, ఉదయ్ కిరణ్, సంతోష్, అనిల్, గణేష్, రాఖీ తదితరులు పాల్గొన్నారు.

మన నల్లగొండను మనమే అభివృద్ధి చేసుకుందాం

- రూ.18 కోట్లతో సీసీరోడ్లు, రూ.20 కోట్లతో నీలగిరి నిలయం,రూ.260 కోట్లతో చుట్టూ రోడ్ల నిర్మాణం
- మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

హైదరాబాద్ తర్వాత రాష్ట్రంలో అతిపెద్ద జిల్లాగా ఉన్న నల్గొండను అన్ని రకాలుగా అభివృద్ధి చేసేందుకు కలిసికట్టుగా కృషి చేద్దామని రాష్ట్ర రోడ్లు, భవనాలు, సినిమాటోగ్రఫీ శాఖల మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం నల్గొండ మున్సిపల్ సమావేశ మందిరంలో నిర్వహించిన నల్గొండ మున్సిపాలిటీ సర్వసభ్య సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. నల్గొండ జిల్లాను అభివృద్ధి చేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల అభివృద్ధికి చర్యలు తీసుకుంటున్నదని, ఇందులో భాగంగా నల్గొండ పట్టణంలో 18 కోట్ల రూపాయలతో సీసీరోడ్లు నిర్మాణం చేపట్టడం జరిగిందని, 20 కోట్ల రూపాయలతో నీలగిరి నిలయాన్ని నిర్మిస్తున్నామని తెలిపారు. 260 కోట్ల రూపాయలతో పట్టణం చుట్టుపక్కల రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. సంవత్సరంలోపు పట్టణం మొత్తం అండర్ గ్రౌండ్ డ్రయినేజీతో సహా రోడ్లు ప్రతి వార్డులో సీసీ రోడ్లతో పాటు, ప్రతి ఇంటికి తాగు నీరు ఇచ్చే బాధ్యత తీసుకుంటామన్నారు. ఇందుకు గాను అందరూ సహకరించాలని కోరారు. గ్రామకంఠం, ప్రభుత్వ భూములలో ఇండ్లు నిర్మించుకుని ఇంటి నంబర్లు లేని వాటిని గుర్తించి వారికి ఇంటి నెంబర్‌తో పాటు ఇతర సౌకర్యాలు కల్పించేందుకుగాను చర్యలు తీసుకుంటామన్నారు. వెంటనే బృందాలు ఏర్పాటు చేసి తగు చర్యలు తీసుకోవాలని ఆయన కలెక్టర్ నారాయణరెడ్డిని ఆదేశించారు. హైదరాబాద్ నుండి విజయవాడ జాతీయ రహదారి 6 లైన్ల రోడ్డుకు టెండర్లు పిలువనున్నామని, 20 కోట్ల రూపాయలతో కలెక్టరేట్ ఎదురుగా స్కిల్ డెవలప్‌మెంట్ సెంటర్ నిర్మిస్తున్నామని తెలిపారు. కౌన్సిలర్లు మాట్లాడుతూ పలువురు కౌన్సిలర్లు మాట్లాడుతూ పట్టణంలో కొన్ని వార్డులలో మురికికాలువల సమస్య ఉందని, అదేవిధంగా రోడ్ల సమస్య ఉందని, ఉదయ సముద్రాన్ని పర్యాటక ప్రాంతంగా తీర్చిదిద్దాలని, పానగల్, ఛాయా సోమేశ్వర దేవాలయం, పచ్చల సోమేశ్వరాలయాన్ని పర్యాటకంగా ఏర్పాటు చేయాలని, పట్టణాన్ని కలిపే నాలుగు రోడ్ల అభివృద్ధికి చర్యలు చేపట్టాలని, పలు సూచనలు చేశారు . ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన మున్సిపల్ చైర్మెన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ నల్గొండ మున్సిపాలిటీ అభివృద్ధికి రాష్ట్ర రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సహకారంతో అన్ని రకాల చర్యలను తీసుకుంటున్నామని, రోడ్లు, డ్రైన్లు, తాగునీరు, విద్యుత్ వంటి వాటిని అన్ని కాలనీలలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్, మున్సిపల్ కమిషనర్ సయ్యద్ ముసాద్ అహ్మద్, ఆర్డబ్ల్యూఎస్ ఎస్ఈ వెంకటేశ్వర్లు, పబ్లిక్ హెల్త్ ఎస్ఈ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అదేవిధంగా నల్గొండ మండలం, దొనకల్ గ్రామంలో మూడు కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న 33/ 11 కేవీ సబ్ స్టేషన్‌కు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ నల్గొండ చుట్టుపక్కల ప్రాంతం మొత్తం బోరు బావుల పై ఆధారపడిన ప్రాంతమని, బ్రాహ్మణవెల్లెముల ప్రాజెక్టు ద్వారా చెరువులను నింపుకున్నట్లయితే ఈ కష్టాలు తీరుతాయన్నారు..విద్యుత్ ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని ఇటీవల జిల్లాలో ఏడు 33 / 11 కేవీ సబ్ స్టేషన్లను మంజూరు చేయడం జరిగిందని, వారంలో రేగట్ట 3/11 కేవి సబ్ స్టేషన్ పనులకు శంకుస్థాపన చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. బ్రాహ్మణ వెల్లేముల ప్రాజెక్టు పనులు వేగవంతంగా జరుగుతున్నాయని, ఈ ప్రాజెక్టు ద్వారా దొనకల్ చెరువును సైతం నింపుతామని తెలిపారు. దొనకల్‌లో లూజ్ వైర్ల సమస్యను పరిష్కరించాలని, అదేవిధంగా 5 ఎం వి ఏ పవర్ ట్రాన్సుర్లు రెండు మంజూరు చేయాలని పక్కనే ఉన్న సీఎండీ భిక్షపతిని ఆదేశించారు.కలెక్టర్ మాట్లాడుతూ రైతులు బాగుంటేనే అందరూ బాగుపడతారని, విద్య, వైద్య సేవలు ప్రజలకు అందిం చాలన్నారు.ఈ కార్యక్రమంలో ట్రాన్స్‌కో ఎస్ఈ చంద్రమోహన్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఎలక్ట్రిసిటీ డీఈ, మాజీ జెడ్పీటీసీ లక్ష్మయ్య, పాల్గొన్నారు.

పలు జాతీయ అవార్డులు అందుకున్న ప్రధానోపాధ్యాయులు

నవతెలంగాణ-పెద్దవూర

కృషి, పట్టుదల, సమయస్ఫూర్తి ఉంటే ఎన్ని అవార్డులైనా సాధించొచ్చని పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకట్రామ్‌నాయక్ నిరూపించారు. గతంలో ఆడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల లోప్రాథమిక పాఠశాలలో ప్రధానోపాధ్యాయులుగా పని చేశారు. విద్యార్థుల సర్వతో ముఖాభివృద్ధికి, మానసిక వికాసానికి దోహదం చేస్తూ, నాణ్యమైన విద్యను అందిచేందుకు కృషి చేసినందుకు గాను, అలాగే అంకిత బావం, క్రమశిక్షణ, చిత్తశుద్ధితో పాటుపడుతూ పాఠశాల అభ్యున్నతికి కృషి చేసినందుకు గాను జాతీయ స్థాయిలో స్వచ్ విద్యాలయ పురస్కారం, రాష్ట్ర స్థాయిలో ఉత్తమ ఉపాధ్యాయ పురస్కారం, మహారాష్ట్ర, ఢిల్లీ, చత్తీష్‌ఘడ్ రాష్ట్రాల ముఖ్యమంత్రుల నుండి వివిధ రకాల అవార్డులు అందుకున్నారు. విద్యారాంగానికి చేసిన కృషికి గాను బాల మోహన్‌దాసు నుంచి తెలంగాణ రత్న అవార్డు, అర్చిత సాహిత్య సాంస్కృతిక, స్వచ్ఛంద సేవాసంస్థ 15వ వార్షికోత్సవంలో భాగంగా రాష్ట్రంలో కొందరికి మాత్రమే అందించే తెలంగాణ రత్న అవార్డును అందుకున్నారు. అడవిదేవులపల్లి మండలం మొల్కచర్లలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో పనిచేసినప్పుడు సొంత ఖర్చులతో పాఠశాలను అభివృద్ధికి కృషి చేశారు. 208 మంది విద్యార్థులున్న ఆడవిదేవులపల్లి మండలం మొల్కచర్ల మండలపరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయుడు వడిత్య వెంకట్రానాయక్ రూ.లక్ష వెచ్చించి పాఠశాలలో బెంచీలు,ప్రొజెక్టర్, మౌలిక వసతులు కల్పించారు.విద్యార్థులు అర్ధమయ్యేలా ఆసక్తి పెంచేలా వినకం కంటే చూడడం ద్వారా సులువుగా అర్థమవుతుందనే ఆలోచనతో తరగతి గదుల్లో పక్షులు, ఆంగ్ల, తెలుగు వర్ణమాలతో వచ్చే పదాలను ప్రదర్శించారు. తరగతిగదుల్లో రేఖాంశాలు,భూమి, మానవశరీర భాగాల చిత్రాలను చిత్రించారు. విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేరీతిలో కంప్యూటర్ విద్యను అందించారు.తరగతి స్థాయికి అనుగుణంగా బొమ్మలు, ఆంగ్లఅక్షరాలు వేయించి పిల్లలకు సులభరీతి బోధనతో ఆకట్టుకుంటున్నారు.దీంతో చదువుపై ఆసక్తితో పాటు పాఠశాలస్థాయి నుంచే నైతిక విలువలు పెరిగేందుకు. దోహదపడింది. ఇలాంటి ఉపాధ్యాయులు నూటికి కోటికో ఒకరిద్దరే వుంటారు.ఇప్పుడు బదిలీపై పెద్దవూర మండలం పోతునూరు ప్రాథమికోన్నత పాఠశాలకు ప్రధానోపాధ్యాయులగా వచ్చారు.

పెండింగ్ డీఏలను విడుదల చేయాలి

నవతెలంగాణ-నిడమానూరు

పెండింగ్ డీఏలను ప్రభుత్వం వెంటనే విడుదల చేయాలని పీఆర్టీయూ మండల అద్యక్షుడు పాంపాటి శ్రీనివాసులు డిమాండ్ చేశారు. శుక్రవారం మండలంలోని మూప్పారం ఉట్కురు ఎర్రబెల్లి సోమోరి గూడెం వెంకటాపురం మారుపాక వెంపాడు లోని పాఠశాలలో పిఆర్టియు సభ్యత్వ నమోదు కార్యక్రమం నిర్వహించి ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. పాఠశాలల్లో స్కావెంజర్‌లను ఏర్పాటు చేయాలనీ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నరేందర్ మాజీ జిల్లా అద్యక్షుడు బిక్షంగౌడ్, జాన్‌రెడ్డి, వెంకట్ రెడ్డి, కిరణ్, కోటయ్య పాల్గొన్నారు.

పాఠశాలకు ప్రింటర్, బోధన అభ్యసన సామగ్రి బహూకరణ

నాంపల్లి: మండలంలోని దామెర ప్రాథమికోన్నత పాఠశాలకు సేవాస్ఫూర్తి ఫౌండేషన్ వారు శుక్రవారం రూ.75 వేల విలువైన పాఠశాల ఉపకరణ సామగ్రి, ప్రింటర్, బోధన అభ్యసన సామగ్రిని బహూకరించారు. ఈ కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి స్వర్ణకుమారి మాట్లాడుతూ సేవా స్ఫూర్తి ఫౌండేషన్ సేవా కార్యక్రమాలను అభినందించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు చందారాజశేఖరం సేవా స్ఫూర్తి ఫౌండేషన్ స్థాపకులు ఒంగూరు విజయ భాస్కర్‌రెడ్డి, డైరెక్టర్ ఊరే సుగ్రీవరెడ్డి, ప్రాజెక్టు మేనేజర్ రత్నాకర్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.సేవాస్ఫూర్తి ఫౌండేషన్ స్థాపకులు అధ్యక్షులు ఒంగూరు విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వూరే బుచ్చిరెడ్డి,వూరే విజయ, గ్రామ మాజీ సర్పంచ్ దామెరయాదగిరి, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీ చైర్మెన్ బలుసుల నాగరాణి, పాఠశాల ఉపాధ్యాయులు బత్తుల యాదయ్య, గుంటి వెంకటరమణ, జ్యోతి, శ్రీహరి, గురిజ మహేష్, ఉజ్వల, రాచమల్ల శ్రవణ్‌కుమార్, శిరీష , బుడిగపాక రవి, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

ఎన్ఎంఆర్ లను పర్మినెంట్ చేయాలి

- మంత్రి ఉత్తమ్‌కు వినతి

నవతెలంగాణ-మిర్యాలగూడ



ఎన్ ఎస్పి ఇరిగేషన్ శాఖలో పనిచేసే ఎన్ ఎంఆర్ లను పర్మినెంట్ చేయాలని ఎన్ ఎంఆర్‌లు శుక్ర వారం హైదరాబాద్‌లో భారీ నీటి పారుదల శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డికి కలిసి వినతిపత్రం అందజేశారు. ఎన్నో ఏళ్లుగా ఎన్ఎస్పీలో ఎన్ఎంఆర్లుగా పనిచేస్తున్నామని చెప్పారు. తమ ఉద్యోగాలను పర్మినెంట్ చేసి ఆదుకోవాలని కోరారు. రిటైర్మెంట్ తర్వాత ఎంఎంఆర్‌లకు ఎలాంటి బెనిఫిట్స్ అందడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. నిత్యం విధి నిర్వహణలో కాలువల వెంట తిరుగుతున్నామని పనికి తగ్గ వేతనం అందడం లేదని వాపోయారు. ఎన్ఎంఆర్‌లను పర్మినెంట్ చేసి సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పించి రిటైర్మెంట్ బెనిఫిట్స్ ఇవ్వాలని జీతంలో సగం పెన్షన్ ఇవ్వాలని కోరారు. ఆ విదంగా చర్యలు తీసుకోవాలని కోరారు. స్పందించిన మంత్రి సమస్యను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కారాన్ని కృషి చేస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎమ్ఆర్ సంఘం నాయకులు రాములు, మూర్తుజా, మహేబాలి, నాగేశ్వర్ రావు తదితరులు ఉన్నారు.